వాస్తవం
డెయిలీ.కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
బుధవారం 29.07.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)

## వెంటిలేటర్‌పైనే
# పెద్ది సుదర్శన్ రెడ్డి

హెల్త్ బులెటిన్ విడుదల



3లో..

# కవితక్కకు 9 ఏండ్లకు జ్ఞానోదయం
# ఇప్పుడు గుర్తుకొచ్చిన నేరెళ్ల దాష్టికం

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు గత ప్రభుత్వంలో నేరెళ్లలో జరిగిన దాష్టీకం మొత్తం తెలంగాణ సమాజం తల దించుకునే సంఘటన అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వ కుంట్ల కవిత అన్నారు. సంఘటన జరిగి దాదాపు 9 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కూడా ఈ దాష్టీకానికి పాల్పడిన ఒక్క పోలీసుకు గానీ ధన దాహంతో పేదల ప్రాణాలు తీసిన పెద్ద లకు గానీ ఎందుకు శిక్ష పడలేదని కవిత ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఈ సంఘటన జరిగినప్పుడు తాను కూడా భాగస్వామిగా ఉన్నందుకు సిగ్గుతో తలదించుకోని క్ష మాపణ అడుగుతున్నానని అన్నారు.





- ఇన్నేండ్లు దర్జాగా పదవులు..హోదాలు
- దాష్టికమని ఏనాడు గుర్తుకు రాలేదు
- సిగ్గుతో తలదించుకోవాలని
- నేరెళ్ల ఒక్కటేనా...నాటి బీఆర్ఎస్ హయాంలో
- అనేక అక్రమాలు..కేసుల పర్వం
- ప్రశ్నించిన వేలాదిమందిని
- అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టలేదా?
- నాటి అక్రమాలపై కవిత,కేటీఆర్‌లకు బాధ్యత లేదా?
- నేడు ఇద్దరు కారుస్తున్నది మొసలి కన్నీళ్లే

రేపటి సంచిక...
కే.ఆర్ ఉన్నమాటలో
చదవండి...ఉన్నది ఉన్నట్లుగా

# నేరెళ్ల దాష్టికం సిగ్గుతో తలదించుకునే ఘటన



12లో..

అప్పుడు పాలించిన కుటుంబంలో ఉన్నందుకు
నేను సిగ్గుతో తలదించుకుంటూ క్షమాపణ అడుగుతున్నా
రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కేటీఆర్‌లు బాధితులకు
ఎందుకు న్యాయం చేయటం లేదు? : తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

# కవిత క్షమాపణలను స్వాగతిస్తున్నాం

### గత పాలకులు క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్ చేయాలి
### ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, జులై 28:** బీఆర్ఎస్ పాలనపై టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత క్షమాపణలు చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గత పాలకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయాలని కవితకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాడారు. బీఆర్ఎస్ నేతలు డబుల్ 420 అని అభివర్ణించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. అసెంబ్లీకి వస్తే ఆయన మర్యాదకు ఇబ్బంది రానివ్వమని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైడ్రా మంచిదని సాధారణ ప్రజలు చెబుతున్నారని తెలిపారు. హైడ్రాకు మద్దతుగా ప్రజలు ర్యాలీ తీస్తున్నారని చెప్పారు. అయితే హైడ్రా విషయంలో హైకోర్టు తీర్పును గౌరవిస్తామని స్పష్టం చేశారు.తాము చెప్పాల్సింది కోర్టుకు చెబుతామని అన్నారు. రాజకీయం కోసమే హైడ్రాకు వ్యతిరేకమైన పిటిషన్లు వేస్తున్నారని ఆరోపించారు. హైడ్రాకి వ్యతిరేకంగా బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. కోర్టు పూర్తి తీర్పు ఇంకా రాలేదని గుర్తు చేశారు. మీడియాలో, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని తీసుకెళ్తోందంటూ బీఆర్ఎస్ పార్టీపై మంత్రి శ్రీధర్ బాబు నిప్పులు చెరిగారు.

# హైడ్రా పనులు కొనసాగించి తీరుతాం

- హైడ్రా అధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ ప్రభుత్వానికి ఉంది
- కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోం



3లో..

- గండిపేట బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదలా? పెద్దలా?
- ఎన్ కన్వెన్షన్ పేదలదా? పెద్దలదా?
- మేం తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణ హైడ్రా
- ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నాయి
- దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారు
- కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తాం
- డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జా కోర్లు హైడ్రా వద్దంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమని స్పష్టం చేశారు. గండిపేట బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదలా? పెద్దలా? అని విపక్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? పెద్దలదా? అని వారిని నిలదీశారు. హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభివర్ణించారు. హైడ్రాకు ఉన్నతాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభుత్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు.

# గ్రామాలకు 'నరక' రహదారి!

**ఎన్‌హెచ్-563 విస్తరణ**

**పిచ్చి ప్లానింగ్.. తీవ్ర నిర్లక్ష్యం**

**గాలిలో దీపంలా వేలాది మంది ప్రాణాలు**

**రోడ్డెక్కిన శాంతినగర్, గ్రామస్థులు**

**వాస్తవం : ఎల్కతుర్తి**

అభివృద్ధి అంటే వేగంగా వెళ్లే వాహనాల కోసం రోడ్డు వేయడం మాత్రమే కాదు.. ఆ రోడ్డు ఇరువైపులా నివసించే మనుషుల ప్రాణాలకు, ప్రయాణ సౌకర్యాలకు కనీస విలువ ఇవ్వడం! కానీ, నేషనల్ హైవే 563 విస్తరణ పనుల్లో జాతీయ రహదారుల సంస్థ అధికారులు ప్రదర్శిస్తున్న తీరు చూస్తుంటే 'ఇంజనీరింగ్ విజ్ఞత' అన్నదే మచ్చుకైనా కనిపించడం లేదు. ఎసి గదుల్లో కూర్చొని మ్యాప్‌లపై గీతలు గీసిన అధికారులు, క్షేత్రస్థాయిలో వేలాది మంది గ్రామీణ ప్రజలను ఏకాకులుగా మార్చేశారు.

**శాంతినగర్ వాసులకు 'కటాఫ్' కష్టాలు**

శాంతినగర్ గ్రామం గుండా వెళ్లే రహదారికి అనుసంధానంగా సరైన యూ-టర్న్ గానీ, సర్వీస్ రోడ్డు గానీ కేటాయించలేదు. ఈ గ్రామంలో ఒక ప్రైవేట్ పాఠశాల, విద్యుత్ సబ్-స్టేషన్, రైస్ మిల్లు, విస్తారంగా వ్యవసాయ భూములు ఉన్నాయి. నిత్యం వందలాది మంది చిన్నారులు, రైతులు రాకపోకలు సాగించే ఈ ప్రాంతంలో అధికారుల ఉదాసీనత వల్ల ప్రయాణం నరకప్రాయంగా మారింది.

**పొలానికి వెళ్లాలన్నా సుదూర ప్రయాణమే:**

శాంతినగర్‌లోని 'కోతులనడుమ' ప్రాంతవాసుల తమ స్వంత చేన్లలోకి వెళ్లాలంటే రైతులు చిన్నపాంయ్యపల్లి అండర్ బ్రిడ్జ్ వరకు వెళ్లి, అక్కడి నుండి మళ్లీ వెనక్కి తిరిగి రావాల్సి వస్తోంది.

**హుజూరాబాద్ వెళ్లాలంటే జేబులకు చిల్లు:**

శాంతినగర్ వాసులు హుజూరాబాద్ వెళ్లాలంటే వల్బాపూర్ రెండు కిలోమీటర్లు దాకా వెళ్లి మళ్లీ యూ-టర్న్ తీసుకోవాల్సి వస్తోంది. నిత్యం మండిపోతున్న ఇంధన ధరల వేళ, అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల సామాన్యుల జేబులు ఖాళీ అవుతున్నాయి.

**కనీస సూచిక బోర్డులు ఏవి?:**

రోడ్డు పనులు పూర్తి కావస్తున్నా ఊరి పేరు తెలిపే సూచిక బోర్డు లేదు, బస్సు నిలబడేందుకు బస్ స్టాప్ షెల్టర్ లేదు.

**ఒక్క చక్రబంధంలో ఏడు గ్రామాలు:**

సమస్య కేవలం శాంతినగర్‌తోనే ఆగలేదు. పక్కనే ఉన్న కోతులనడుమ గ్రామం మీదుగా రాకపోకలు సాగించే పరిసర గ్రామాల ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారింది.ఎన్ ఎచ్ -563 అలైన్‌మెంట్ వైఫల్యం వల్ల ఏకంగా ఒకేసారి ఏడు గ్రామాల రవాణా వ్యవస్థ ఛిన్నాభిన్నం అయింది దండేపల్లి, వీరనారాయణపూర్, దగ్గర్పల్లి ఈ గ్రామాల ప్రజలు కోతులనడుమ గ్రామం వారు గానీ, అటు హనుమకొండ లేదా హుజూరాబాద్ వైపు వెళ్లాలన్నా సరైన దారి లేక కిలోమీటర్ల కొద్దీ తిరగాల్సి వస్తోంది. అలాగే జీల్గుల, జగన్నాథపూర్, గోపాల్పూర్ ఈ పరిసర గ్రామాల ప్రజలు కోతుల నడుమ మీదుగా మెయిన్ రోడ్డు ఎక్కి హనుమ కొండకు లేదా హుజూరాబాద్‌కూ వెళ్లాలంటే ఎన్నో కిలోమీటర్ల అదనపు భారం మోయాల్సి వస్తోంది. అసలు ఈ ప్రాజెక్ట్ డిజైన్ చేసిన ఇంజనీర్లకు క్షేత్ర స్థాయిలో ఉన్న గ్రామాల భూగోళం తెలుసా? లేక కేవలం కాంట్రాక్టర్ల లాభాల కోసమే ఈ రోడ్డు డిజైన్ చేశారా? అని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజాస్వామ్యంలో అర్జీలకు విలువుందా?**

ఈ దారుణమైన రవాణా దిగ్బంధంపై గత కొన్ని రోజులుగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జరిగే 'గ్రీవెన్స్' కార్యక్రమంలో పిర్యాదులు చేసినా, నేషనల్ హైవే అదారిటీస్ అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఫలితం శూన్యం. ప్రజా వినతులను చెత్తబుట్టలో పడేసే అలవాటు అధికారులకు బాగా వంటబట్టింది. ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు పోయాక గానీ ఏసీ గదుల్లోంచి అధికారులు బయటకు రారా? అని గ్రామస్థులు నిలదీస్తున్నారు.అధికారుల ఉదాసీనతతో విసిగెత్తిన శాంతినగర్, గ్రామస్థులు మరియు పాఠశాల విద్యార్థులు మంగళవారం నేషనల్ హైవేపై బైఠాయించి నిర్వహించిన ధర్నా అధికారుల వైఫల్యానికి చెంపపెట్టు. చిన్న పిల్లలు, రైతులు సైతం రోడ్డుపైకి వచ్చి తమ హక్కుల కోసం నిరసన తెలపాల్సి వచ్చిందంటే పరిపాలనా యంత్రాంగం ఏ స్థా యిలో నిద్రపోతోందో అర్థమవుతోంది. సమాచా రం అందుకున్న ఎల్కతుర్తి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని "పై అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం" అని నచ్చజెప్పడంతో గ్రామస్థులు నిరసనను తాత్కాలికంగా విరమించారు.ఇది కేవలం ప్రారంభం మాత్రమే! వెంటనే శాంతినగర్, కోతులనడుమ పరిసర ప్రాంతాల్లో సర్వీస్ రోడ్డు నిర్మించి, అనుకూలమైన ప్రదేశాల్లో యూ-టర్న్ సౌకర్యం కల్పించకపోతే ఎన్‌హెచ్-563పై రవాణాను పూర్తిగా స్తంభింపజేసి, ఆందోళనలను ఉధృతం చేస్తామని గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇకనైనా కలెక్టర్, నేషనల్ హైవే అదారిటీస్ ఉన్నతాధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాసాని వేళాంగిమేరి రాయపురెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ రెడ్డి, సందీప్ రెడ్డి, పెద్దారెడ్డి ప్రదీప్ రెడ్డి, ఇన్నారెడ్డి, పెంటారెడ్డి స్వప్న, సింగారెడ్డి జ్యోతి, సెంట్ అన్స్ స్కూల్ యాజమాన్యం, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ధనిక సీఎంగా డీకే శివకుమార్

■ రెండో స్థానంలో ఏపీ సీఎం చంద్రబాబు

■ కేసుల్లో తెలంగాణ సీఎం రేవంత్ టాప్

**అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ నివేదికలో వెల్లడి**







**న్యూఢిల్లీ, జూలై 27 :** దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రుల జాబితాలో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు టాప్ 3 స్థానాలను దక్కించుకున్నారు. ఇక.. కేసుల విషయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దేశంలోనే అగ్రస్థానంలో నిలి చారు. ఆయనపై ఏకంగా 89 కేసులున్నా యి. దేశంలోని 28 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన మొత్తం 31 మంది ప్రస్తుత ముఖ్యమంత్రుల అఫిడవిట్ల ఆధారంగా రూపొందించిన నివేదికను ఏడీఆర్ (అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్) విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం.. 31 మంది సీఎంల ఆస్తుల మొత్తం విలువ రూ.3,660 కోట్లు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్ రూ.1413 కోట్ల ఆస్తులతో సంపన్న సీఎంల జాబితాలో అగ్రస్థానంలో నిలవగా.. రూ.931 కోట్ల ఆస్తులతో ఏపీ సీఎం చంద్రబాబు రెండో స్థానంలో నిలిచారు. తమిళనాడు సీఎం విజయ్ రూ.648 కోట్లతో మూడో స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి రూ.30 కోట్లకు పైగా ఆస్తులతో 8వ స్థానంలో నిలిచారు. అతి తక్కువ ఆస్తులున్న వారిలో జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా రూ.55 లక్షలతో మొదటిస్థానంలో, బెం గాల్ సీఎం సువేందు అధికారి రూ.85 లక్షలతో రెండో స్థానంలో, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ రూ.కోటితో మూ డో స్థానంలో ఉన్నారు.ఆస్తుల సంగతి పక్కన పెడితే.. మొత్తం 14 మంది సీఎంలపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇద్దరు సీఎంలపై హత్యాయత్నం కేసులున్నాయి. రేవంత్ తర్వాత అత్యధికంగా బెంగాల్ సీఎం సువేందు అధికారిపై 29 కేసులున్నాయి. 19 కేసులతో ఈ జాబితాలో డీకే శివకుమార్ మూడో స్థానంలో ఉన్నారు.



నాలుగో స్థానంలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబుపై 19 కేసులు ఉన్నాయి. 31 మంది సీఎంలలో 17 మంది 51-60 ఏళ్ల మధ్య వయసులో ఉండగా, 8 మంది 41-50 ఏళ్ల మధ్య వయసులో ఉన్నారు.

# నిరసనకారులపై చర్యలు వద్దు

**లాఠీ-ఛార్జ్, దౌర్జన్యాలపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం**

**శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించింది**

**ఘటనలపై 'స్వతంత్ర విచారణ' జరగాలి**

**మైనర్లు, నేరచరిత్ర లేని విద్యార్థులను వెంటనే విడుదల చేయండి**

**సుప్రీం కోర్టు ఆదేశం**



**ఢిల్లీ, జులై 28:** నీట్ పరీక్ష పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో అరెస్టయిన విద్యార్థుల విషయంలో సుప్రీంకోర్టు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. 18 ఏళ్లలోపు మైనర్లు, అలాగే ఎలాంటి నేరచరిత్ర లేని విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి, వారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అత్యున్నత న్యాయస్థానం తన తాత్కాలిక ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశంపై దేశవ్యాప్తంగా సాగిన నిరసనల సమయంలో, విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, దౌర్జన్యాలపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటనలకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా, అత్యున్నత న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని గుర్తుచేసింది.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. 'నిర్దోషులపై అతిక్రమణలు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ఊరుకోదు, తన పని తాను చేసుకుపోతుంది' అని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఘటనలపై 'స్వతంత్ర విచారణ' జరగాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. 'బాధ్యులను తేల్చనప్పుడు, విచారణకు అర్థమే లేదు' అని వ్యాఖ్యానించారు.ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలుపడం పౌరుల ప్రాథమిక హక్కు అని అత్యున్నత కోర్టు స్పష్టం చేసింది. నీట్ పరీక్షలో అక్రమాలపై న్యాయం కోరుతూ విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న తరుణంలో, వారిపై బలాన్ని ప్రయోగించడం సరికాదని కోర్టు భావించింది.ఈ ఆందోళనల సమయంలో విద్యార్థులపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, గాయపడిన పోలీసుల రక్షణ, వారి భద్రతా పరికరాల గురించి కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని కోర్టు పేర్కొంది. శాంతిభద్రతల నిర్వహణ అనేది ద్వితీయ ప్రాధాన్యం కాకూడదని స్పష్టం చేసింది.దేశవ్యాప్తంగా వివిధ సందర్భాల్లో జరుగుతున్న నిరసనల సమయంలో శాంతిభద్రతల నిర్వహణకు, అల్లర్లను అదుపు చేయడానికి సంబంధించి ఒకే విధమైన (ఏకీకృత) ప్రొటోకాల్ అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. వేర్వేరు ప్రాంతాల్లో పోలీసులు వేర్వేరుగా ప్రవర్తించడం సరికాదని, నిర్దిష్ట నియమావళి ఉండాలని సూచించింది.

# కాజీపేట రైల్వే డివిజన్ సాధించే వరకు పోరాటం

**దాస్యం వినయ్ భాస్కర్**

**వాస్తవం : వరంగల్ ఉమ్మడి జిల్లా**

కాజీపేట రైల్వే డివిజన్, కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు, భూ బాధితులకు ఉపాధి, రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం బీఆర్ఎస్ ఉద్యమాన్ని కొనసాగిస్తుందని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. ఈ నెల 30న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాకు వెళ్తున్న పార్టీ శ్రేణులకు మంగళవారం కాజీపేట రైల్వే స్టేషన్‌లో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాటాలే తమ పంథా అని, హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తామని చెప్పారు.




ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడినట్లే రాష్ట్ర హక్కుల సాధన కోసం కూడా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల నాలుగు దశాబ్దాల కోచ్ ఫ్యాక్టరీ కలను సాకారం చేసేందుకు బీఆర్ఎస్ కృషి చేసిందన్నారు. కాజీపేట రైల్వే డివిజన్ సాధించే వరకు ఉద్యమం ఆగదని, ప్రజల ఆకాంక్షల మేరకు పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సంకు నర్సింగరావు, బొంగు అశోక్ యాదవ్, జోరిక రమేష్, నార్లగిరి రమేష్,రఘు వంశీ పాల్గొన్నారు.

# పిన్నారంలో వనమహోత్సవం



**వాస్తవం : చెన్నూర్ ఆర్ సి**

తెలంగాణ రాష్ట్ర కార్మిక , గనుల శాఖ మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు కోటపల్లి మండలం పిన్నారం గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించి పల్లె మొత్తం మొక్కల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొన్నాల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులూ గజ్జల చిన్న పోశం, పొన్నాల రాజబాపు, వార్డుసభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైడ్రా పనులు కొనసాగించి తీరుతాం

- హైడ్రా అధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ ప్రభుత్వానికి ఉంది
- కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోం



- గండిపేట బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదలా? పెద్దలా?
- ఎన్ కన్వెన్షన్ పేదలదా? పెద్దలదా?
- మేం తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణ హైడ్రా
- ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నాయి
- దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారు
- కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తాం
- డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జా కోర్లు హైడ్రా వద్దంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమని స్పష్టం చేశారు. గండిపేట బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదలా? పెద్దలా? అని విపక్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? పెద్దలదా? అని వారిని నిలదీశారు. హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభివర్ణించారు. హైడ్రాకు ఉన్నతాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభుత్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు.**

**న్యూఢిల్లీ, జులై 28:**

హైడ్రా పనులు కొనసా గించి తీరుతామని తెలంగాణ ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జా కోర్లు హైడ్రా వద్దంటున్నారని పేర్కొ న్నారు. మంగళవారం ఢిల్లీలో పర్యటిస్తు న్న సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లా డారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమని స్పష్టం చేశారు. గండిపేట బతుకమ్మ కుంటలను ఆక్ర మించింది పేదలా? పెద్దలా? అని విప క్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వె న్షన్ పేదలదా? పెద్దలదా? అని వారిని నిలదీశారు. హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభివర్ణిం చారు. హైడ్రాకు ఉన్నతాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభు త్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించా రంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. హైడ్రా కార్యాచరణ పైన తమకు పూర్తి స్పష్టత ఉందని అన్నారు. కబ్జాకోరులకు సహకరించొద్దంటూ మీడియాకు సూచించారు. డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆఫ్‌లైన్ పరీక్షల వల్లే ఎక్కువ సమస్యలు**

ఆఫ్‌లైన్ పరీక్షల నిర్వహణ వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని అన్నారు. అం దుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిం చాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో రాష్ట్రాల అధికారాలను లా క్కునే యత్నం చేస్తుందంటూ కేంద్రంపై నిప్పులు చెరిగారు. వర్సిటీలపై ఆధిపత్యం చెలాయించాలని కేంద్రం చూస్తోందని విమర్శించారు. విద్య అంశం వీలైనంత వరకు రాష్ట్రాల పరిధిలోనే ఉండాలని అభిప్రాయపడ్డారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టామని వివరించారు. తెలంగాణలో పారదర్శకం గా పరీక్షలు నిర్వహించామని చెప్పారు. గ్లోబరీనా వంటి సంస్థలు నాడు అక్ర మాలు చేశాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చర్యలు తీసుకోనందునే సీబీ ఎస్ఈకి ఈ అక్రమాలు విస్తరించారని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

### రాష్ట్రానికి 11.56 లక్షల ఇళ్లు కేటాయించండి

**కంద్ర మంత్రికి సీఎం రేవంత్ విజ్ఞప్తి**

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లు కేటా యించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రితో ఆయన సమావేశమయ్యా



రు. ఈ సందర్భంగా తెలంగాణకు సం బంధించిన పలు కీలక అంశాలపై చర్చిం చారు. గతంలో గ్రామీణ ఇళ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని తెలిపారు. కూరగాయల పందిళ్లు, పశుగ్రాస ప్లాట్లు, మల్బరీ తోట లు.. పట్టు పురుగుల పెంపకం షెడ్లకు కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిని సీఎం రేవంత్ అనుమతి కోరారు.

## శ్రీలంకతో టెస్టు సిరీస్.. జట్టును ప్రకటించిన బీసీసీఐ

**టెస్టుల్లో జడేజా రీఎంట్రీ**



ఇటీవల జింబాబ్వేతో మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తేడాతో భారత్ జట్టు కైవసం చేసు కుంది. వచ్చే నెలలో శ్రీలంకతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ మంగళవారం భారత జట్టును ప్రకటించింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను వెల్లడించింది. ఈ టెస్టు సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించనున్నాడు. అలానే కేఎల్ రాహుల్ వైస్ కెప్టెన్‌గా ఉండనున్నాడు.బీసీసీఐ ప్రకటించిన జట్టులో టీమిండియా సీనియర్ ప్లేయర్ రవీంద్ర జడేజాకు చోటుదక్కింది. దాదాపు ఏడాది తర్వాత జడేజా టెస్టుల్లో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. సారాన్ష్ జైన్‌కు తొలి సారి భారత జట్టులో చోటు దక్కింది. మధ్యప్రదేశ్ తరపున 131 ఫస్ట్-క్లాస్ వికెట్లు సా ధించిన జైన్, ఇటీవల శ్రీలంక 'ఎ' జట్టుపై ఇండియా 'ఎ' తరపున అద్భుత ప్రద ర్శనలతో జట్టులో తన స్థానాన్ని పదిలపరుచుకున్నాడు.అలానే జస్ప్రీత్ బుమ్రా, సాయి సుదర్శన్‌లను ఎంపిక చేసినప్పటికీ సిరీస్ ప్రారంభమయ్యే సమయానికి ఫిట్‌నెస్ నిరూ పించుకోవాల్సి ఉంటుందని బీసీసీఐ స్పష్టం చేసింది. రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ లో భాగంగా తొలి టెస్టు ఆగస్టు 15 నుంచి 19 మధ్య గాలే వేదికగా జరగనుంది. ఆగస్టు 23 నుంచి 27 వరకు జరిగే రెండో టెస్టుకు కొలంబో వేదిక కానుంది. ఈ సిరీస్‌కు ముందు భారత జట్టు ఆగస్టు 7వ తేదీ నుంచి కొలంబోలో నాలుగు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది.

**శ్రీలంకతో టెస్టులకు భారత జట్టు:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కెఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, జస్ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవదత్ పడిక్కల్, సరన్ష్ జైన్

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం: 9618616110

## భారత వాయుసేనలో చేరండి

**గీతం విద్యార్థులకు పిలుపునిచ్చిన ఐఏఎఫ్ అధికారి దీపక్ భరద్వాజ్**



**వాస్తవం : పటాన్ చెరు :**

భారత వైమానిక దళం (ఐఏఎఫ్)లో అధికారులుగా లేదా అగ్నివీరులుగా చేరి దేశ సేవ చేయాలని గీతం విద్యార్థులను భారత వాయుసేనకు చెందిన మాస్టర్ వారెంట్ ఆఫీసర్ దీపక్ భరద్వాజ్ ప్రోత్సహించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో 'భారత వైమానిక దళ నియామకం: అభివృద్ధి వాహనం - వృత్తి మార్గదర్శనం' అనే అంశంపై మంగళవారం నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఐఏఎఫ్ సహకారంతో, గీతం ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాయుధ దళాలలో వృత్తి అవకాశాల గురించి విద్యార్థులలో అవగాహన కల్పించారు. పలువురు వాయుసేన అధికారుల బృందంతో వచ్చిన దీపక్ భరద్వాజ్, విద్యార్థుల ప్రయోజనం కోసం భారత వైమానిక దళ సామర్థ్యాలను ప్రదర్శించే ఒక మొబైల్ ఎగ్జిబిషన్, సిములేషన్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు.సమావేశాన్ని ఉద్దేశించి దీపక్ భరద్వాజ్ మాట్లాడుతూ, యూపీఎస్సీ, ఏఎఫ్ క్యాట్, ఎన్.సీ.సీ. స్పెషల్ ఎంట్రీ ద్వారా పర్మనెంట్ కమిషన్ లేదా షార్ట్ సర్వీస్ కమిషన్ తో ఐఏఎఫ్ లో చేరవచ్చన్నారు. ఒకసారి ప్రవేశ స్థాయి అధికారిగా చేరాక, వైమానిక దళాధిపతి (చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్) పదవి వరకు ఎదగొచ్చని చెప్పారు. అలాగే ఫ్లయింగ్, టెక్నికల్, గ్రౌండ్ డ్యూటీ విభాగాలతో పాటు, ప్రతి విభాగానికి కావలసిన అర్హతా ప్రమాణాలు, అవసరమైన అర్హతల గురించి కూడా ఆయన విపులంగా తెలియజేశారు.అంతే కాకుండా, ఎయిర్ ఫోర్స్ సెలక్షన్ బోర్డు (ఐఎఫ్ఎస్బీ) ప్రక్రియను కూడా ఆయన వివరించారు. ఇందులో రాత పరీక్షలు, వ్యక్తిత్వ మదింపు, మానసిక పరీక్షలు, గ్రూపు టాస్కులు, ఇంటర్వ్యూలు, వైద్య పరీక్షలు, ప్రతిభ ఆధారిత ఎంపిక వంటి అంశాలు కూడా ఉంటాయన్నారు. శాస్త్రీయ, పారదర్శకమైన ఎంపిక విధానాన్ని ప్రస్ఫుటీకరిస్తూ, విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో, నిబద్ధతతో సిద్ధం కావాలని ఆయన ప్రోత్సహించారు.భారత వైమానిక దళం పరిణామం, జాతీయ భద్రత, సైనిక లాజిస్టిక్స్, మానవతా సహాయం, విపత్తు సహాయం, క్షతగాత్రుల తరలింపులో దాని కీలక పాత్రలతో పాటు 1965, 1971 ఇండో-పాక్ యుద్ధాల సమయంలో దాని సహకారం గురించి కూడా ఒక అవలోకనాన్ని అందించారు. ఐఏఎఫ్ ఆధునిక యుద్ధ విమానాలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లు, గగనతల నిఘా వ్యవస్థలను ఆయన విద్యార్థులకు పరిచయం చేశారు.తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ వేణు కుమార్ నాతి అతిథులకు స్వాగతించి, సత్కరించగా, కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ మహమ్మద్ అక్తర్ ఖాన్, ఇంజనీరింగ్ విద్యార్థులకు వృత్తి అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు.

## వెంటిలేటర్‌పైనే పెద్ది సుదర్శన్ రెడ్డి

**హెల్త్ బులెటిన్ విడుదల**





**హైదరాబాద్:** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రి వైద్యులు తెలిపారు. హఠాత్తుగా గుండెపోటుకు గురై వరంగల్‌లోని రోహిణి ఆస్పత్రిలో సీపీఆర్ అనంతరం యశోదలో చేరిన ఆయనకు అందిస్తున్న ట్రీట్మెంట్ వివరాలను డాక్టర్లు వెల్లడించారు. మంగళవారం పెద్ది హెల్త్ బులెటిన్ ప్రకటిస్తూ.. అడ్వాన్స్‌డ్ క్రిటికల్ కేర్ యూనిట్‌లో నిపుణుల బృందం తీవ్రంగా ప్రయత్నిస్తోందని చెప్పారు.బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై యశోద హాస్పిటల్స్ హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. భారీ పల్మొనరీ ఎంబోలిజంతో షాక్‌కు గురైనందున సుదర్శన్ రెడ్డికి గుండెపోటు వచ్చింది. వెంటనే ఆయనకు వరంగల్‌లోని రోహిణి ఆస్పత్రిలో చికిత్స అందించారు. అనంతరం పెద్దిని యశోదకు తరలించారు. సుమారు 45 నిమిషాల పాటు సీపీఆర్ నిర్వహించి గుండె స్పందన పునరుద్ధరించాం. వరంగల్‌లో థ్రాంబోలైసిస్ చికిత్స అందించారు. ప్రస్తుతం అడ్వాన్స్‌డ్ క్రిటికల్ కేర్ యూనిట్‌లో నిపుణుల బృందం పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. ఇప్పటికీ సుదర్శన్ రెడ్డి వెంటిలేటర్‌పై చికిత్స చేస్తున్నామని పేర్కొన్నారు.తక్కువ మోతాదులో మందులతో పెద్ది రక్తపోటు, ఇతర కీలక అవయవాల పని తీరు నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. అలానే ఆయన శ్వాసక్రియ ప్రస్తుతం వెంటిలేటర్ సాయంతోనే కొనసాగుతోందని పేర్కొన్నారు. ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి మాటలకు, నొప్పి ఉద్దీపనలకు అర్థవంతమైన న్యూరాలజికల్ స్పందన లేదని తెలిపారు. ఈఈజీ,ఎంఆర్ఐ బ్రెయిన్, సిటీ స్కాన్లలో మెదడుకు ఆక్సిజన్ లోపం సూచించే లక్షణాలు కనిపించాయని, 72 గంటల న్యూరాలజికల్ రీ-అసెస్‌మెంట్ బుధవారం నిర్వహిస్తామని వైద్యులు చెప్పారు. రీ-అసెస్‌మెంట్ అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని హెల్త్ బులెటిన్‌లో వైద్యులు స్పష్టం చేశారు. పెద్ది ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలపై ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తున్నామని యశోదా ఆస్పత్రి అధికారులు వెల్లడించారు.

# చందానగర్ నాలా ఆక్రమణపై వివాదం

**-అపార్ట్‌మెంట్ నిర్మాణంపై సమగ్ర విచారణకు స్థానికుల డిమాండ్**

**-సర్వే నెంబర్ 26లో నిర్మాణం.. సర్వే నెంబర్ 27 ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలు**

**-బఫర్ జోన్ ఉల్లంఘనలపై అధికారుల చర్యలు ఎప్పుడని ప్రశ్న?**

**-నాలాపై స్లాబు వేసి రాకపోకలు.. నిర్మాణంపై విచారణ జరపాలని స్థానికులు డిమాండ్**

**- టౌన్ ప్లానింగ్ ఏం చేస్తోంది? అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు ఎప్పుడు?**


**వాస్తవం : శేరిలింగంపల్లి, జూలై 28 :**

చందానగర్ పోలీస్ స్టేషన్ సమీపంలోని గంగారం నాలాను ఆనుకుని నిర్మాణంలో ఉన్న "ప్రేమ్స్ శ్రీ ప్రసస్తి" అపార్ట్‌మెంట్ నిర్మాణం వివాదానికి కేంద్రబిందువుగా మారింది. నాలా బఫర్ జోన్ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణం జరుగుతోందని, సంబంధిత శాఖలు వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, సర్వే నెంబర్ 26లో సుమారు 22 గుంటల స్థలంలో సెల్లార్, స్టిల్ట్, పై అంతస్తులతో అపార్ట్‌మెంట్ నిర్మాణం కొనసాగుతోంది. అయితే ఆమోదించిన ప్లాన్‌లో భవనానికి అప్రోచ్ రోడ్డు లేకపోయినా, గంగారం నాలాపై సుమారు 300 మీటర్ల మేర స్లాబ్ వేసి రాకపోకలు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గతంలో నాలాపై నిర్మించిన రోడ్డును అధికారులే తొలగించినప్పటికీ, అనంతరం మళ్లీ అదే ప్రాంతంలో నిర్మాణం చేపట్టి అనుమతులు పొందడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు. ఇరిగేషన్ శాఖ నిబంధనల ప్రకారం నాలా బఫర్ జోన్‌ను ఖాళీగా ఉంచాల్సి ఉండగా, ఆ ప్రాంతంలో ప్రహరీ గోడ నిర్మించారని, అంతేకాకుండా సర్వే నెంబర్ 27లోని ప్రభుత్వ భూమిలో కూడా ఆక్రమణ జరిగినట్లు కెడస్ట్రల్ మ్యాపులలో స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపిస్తున్నారు. దీనివల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహానికి తీవ్ర అంతరాయం ఏర్పడి సమీప కాలనీలు ముంపునకు





గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే హైడ్రా, రెవెన్యూ, ఇరిగేషన్ తదితర శాఖలకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన నాలా, బఫర్ జోన్, ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో సంబంధిత అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. సీఎంసీ, హైడ్రా, రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా స్థలాన్ని పరిశీలించి నిర్మాణ అనుమతులు, నాలా బఫర్ జోన్, ప్రభుత్వ భూముల ఆక్రమణ, అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలనీ




తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను, నాలా బఫర్ జోన్‌ను వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు. సర్వే నెంబర్ 27లో ప్రభుత్వ భూమి ఆక్రమణపై మ్యాపుల ఆధారంగా విచారణ కొనసాగుతోందని, బఫర్ జోన్‌లో నిర్మించిన ప్రహరీ గోడను నిర్మాణదారులు స్వచ్ఛందంగా తొలగించకపోతే రెవెన్యూ శాఖే తొలగిస్తుందని గతంలోనే తెలియజేశారు.

---

# రామగుండంలో అభివృద్ధి ఇదేనా?

## అంతిమ సంస్కారాలకు కూడా అనేక అవస్థలే

**ఖని హిందూ శ్మశాన వాటికలో శతకోటి సమస్యలు**

**హిందూ శ్మశాన వాటిక నిర్వాహణను సింగరేణి యాజమాన్యం బాధ్యత తీసుకొని ప్రజలకు ఉచిత సేవలు అందించాలి**

**శ్మశాన వాటిక ముందున్న పదెకరాల సింగరేణి ఖాళీ స్థలాన్ని శ్మశాన వాటిక అభివృద్ధికి కేటాయించాలి**

**స్వచ్ఛంధ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలు చల్లుతు నిరసన తెలిపిన ప్రతినిధులు**

**వాస్తవం : గోదావరిఖని**



గోదావరిఖని ప్రాంతంలోని గోదావరి నది తీరాన ఉన్నటువంటి హిందూ శ్మశాన వాటికలో మంగళవారం రోజున స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలు చల్లుతూ నిరసన నిరసన తెలిపారు. స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షులు మద్దెల దినేష్ , అధ్యక్షులు మాజీ కర్పొరేటర్ అయిత శివ కుమార్ , ప్రధాన కార్యదర్శి దుర్గం నగేష్ ,ఉపాధ్యక్షులు గోలివాడ చంద్రకళలు మాట్లాడుతూ శ్మశాన వాటికలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించలేని పాలకులు, అధికారులు ఉన్న లేనట్టే అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు మూడేళ్ళ నుండి రూపాయికే అంత్యక్రియలు నిర్వహించడం తొలగించడంతో పేద మధ్యతరగతి కుటుంబలాలో ఆర్థికంగా నష్టంగా నష్టపోతున్నారని విమర్శించారు. అదే విధంగా స్మశాన వాటికిలో కనీసం మంచినీటి సౌకర్యం కూడ లేదని ఎవరైనా రాత్రి అంత్యక్రియలు నిర్వహించ వలసి వస్తే విద్యుత్తు సౌకర్యం లేక అనేక అవస్థలు పడుతున్నారని వాపోయారు. చుట్టూ కాంపౌండ్ వాల్ కూడ లేదని, ముఖ్యంగా శవంతో శవ యాత్ర చేస్తూ నడుస్తుంటే కనీసం రోడ్డు సౌకర్యం లేక ప్రజలు నానారకాలుగా ఇబ్బందులకు గురైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక అంత్యక్రియలు నిర్వహించనికి సుమారు పదేళ్ల క్రిందనే గ్యాస్ తో కూడిన మిషనరీ 40లక్షలతో కొనుగోలు చేసిన ఊపయోగం లేకుండా పోయిందని దాని కోసం 60లక్షలతో షెడ్డు నిర్మిస్తే అది కూడ వృథాగా మారిపోయిందని పేర్కొన్నారు.ఇక హిందూ శ్మశాన వాటిక కోసం దాని ముందు ఉన్న 10ఎకరాలు సింగరేణి ఖాళీ స్థలం స్మశాన వాటికకు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పిరేషన్ కమిషనర్ ఏసీ గదుల నుండి బైటికి వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకువాలని ప్రజాప్రతినిధులకు పని చేయడం కాదు అని సూచించారు. కమిషనరు ఏ రోజు అయిన హిందూ స్మశాన వాటికకు వచ్చి సమస్యల పై తెలుసుకున్నారా? అని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ ఉన్నన్ని రోజులు ఈ శ్మశానం అభివృద్ధి కాదని హిందూ శ్మశాన వాటిక నిర్వహణ సింగరేణి యాజమాన్యంకు ఇచ్చి ఉచిత సేవలు అందజేయాలని ఎమ్మెల్యేని జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల శ్రీనివాస్ కంది సుజాత ,సరిత, లక్ష్మి, రామశుశిలా, కొండూ రమాదేవి, ప్రతాప్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

---

# సర్ నమోదులో యువత చురుగ్గా పాల్గొనాలి

**మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి పిలుపు**

**చందానగర్ ప్రజ్ఞా డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో ఎస్ఐఆర్ అవగాహన సదస్సు నిర్వహణ**

**వాస్తవం : శేరిలింగంపల్లి, జూలై 28 :**



భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని, యువత ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రజలలో అవగాహన కల్పించాలని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి పిలుపునిచ్చారు. చందానగర్ డివిజన్ లోని ప్రజ్ఞా డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఓటు హక్కు కలిగిన విద్యార్థులు వెంటనే ఎస్ఐఆర్‌లో తమ నమోదును పూర్తి చేసుకోవాలని, అలాగే తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు ఎస్ఐఆర్ ఫారాలు నింపుకునేలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. "మీ ఓటు.. మీ హక్కు.మీ బాధ్యత" అనే భావనను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, ఓటరు జాబితాలో సరైన వివరాలు నమోదై ఉంటేనే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను ధ్రువీకరించుకోవడంతో పాటు ఇతరులకు కూడా సహకరించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు రాజు, చందర్ రావు, సలీం, శబానా బేగం, శ్రీనివాస్ (బాబులు), నగేష్ రెడ్డి, వంశీ రెడ్డి, జె.వి.రావు, అనంత రెడ్డి, అంజి యాదవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

# బిఎల్ఓ విధులతో సతమతమవుతున్న అంగన్వాడీలు

**బీఎల్ఓ నుంచి అంగన్వాడీలను మినహాయించాలి**

**సిఐటియు నాయకురాలు పాయం రాధా కుమారి డిమాండ్**

**వాస్తవం : చర్ల**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో అంగన్వాడీ టీచర్లు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఒకవైపు బడిలో చిన్నారుల సంరక్షణ, మరోవైపు బిఎల్ఓ విధులు. రెండు గుదిబండల్లా మారి వారిని కుదేలు చేస్తున్నాయి. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఎత్తు, బరువు నమోదు, గుడ్లు, బాలామృతం పంపిణీ, డ్రాప్ అవుట్ పిల్లల వివరాలు, యాప్ ఆధారిత పనులు ఇప్పటికే తలకు మించి ఉన్నాయి. కనీస కంప్యూటర్ పరిజ్ఞానం లేకపోయినా ఫోన్‌లో అప్డేట్లు చేయాల్సి వస్తోంది.దీనికి తోడు ఎన్నికల విధుల పేరిట బిఎల్ఓ డ్యూటీలు అప్పగించడంతో పని ఒత్తిడి రెట్టింపు అయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు సెంటర్‌లో పిల్లలతో ఉండాలి. మధ్యలో యాప్ అప్డేట్లు చేయాలి. అదే సమయంలో ఇంటింటికి తిరిగి ఓటర్ జాబితా పని, ఫారాలు నింపాలంటే ఎలా సాధ్యమని వారు ప్రశ్నిస్తున్నారు. "బిఎల్ఓగా తిరగడం వల్ల కేంద్రాలకు సకాలంలో వెళ్లలేకపోతున్నాం. దీనివల్ల పిల్లల పోషణ, విద్యపై తీవ్ర ప్రభావం పడుతుంది" అని అంగన్వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ప్రధాన బాధ్యత పిల్లల సంక్షేమని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం వారిపై పలు శాఖల పనులు రుద్దుతున్నారని విమర్శలు వస్తున్నాయి.

**మినహాయింపు ఇవ్వాలి సీఐటీయూ డిమాండ్**

తమను బిఎల్ఓ విధుల నుంచి వెంటనే మినహాయించాలని, లేదంటే అదనపు సిబ్బందిని నియమించాలని అంగన్వాడీలు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఈ అంశంపై అధికారులు తక్షణమే స్పందించి అంగన్వాడీలకు న్యాయం చేయాలని స్థానికులు, సీఐటీయూ నాయకురాలు పాయం రాధాకుమారి డిమాండ్ చేశారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Cell No - 8074124190 Editor : MANASANI KRISHNA REDDY

# కాలానికి అనుగుణంగా తీరొక్క కూరగాయల సాగు

**ఎల్ నినో ప్రభావానికి అధిగమించేందుకు మారుపాక రైతు వినూత్న విధానంలో ముందుకు**

**పరిశీలించి అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : వేములవాడ**

కాలానికి అనుగుణంగా తీరొక్క కూరగాయలు సాగు చేస్తున్నారు. వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన చెరుకు తిరుపతి .ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉండడం, భూ గర్భ జలాలు రానురాను తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు భిన్నంగా నమోదు అవుతున్నాయి. సంప్రదాయ వరి ఇతర పంటలకు సాగు నీరు ఎక్కువ అవసరం అవుతుంది. ఎల్ నినో ప్రభావం, తక్కువ వర్షపాతంతో ఇబ్బందులు అధిగమించేందుకు తనకు ఉన్న ఐదు ఎకరాలను బీడుగా వదిలివేయవద్దని, తక్కువ నీటితో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆదాయం పొందాలనే ఉద్దేశంతో వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన చెరుకు తిరుపతి అనే రైతు తనకు ఉన్న ఐదు ఎకరాల భూమిలో వరికి బదులుగా ఇతర పంటలు సాగు చేస్తానని నిర్ణయించుకున్నారు. దాదాపు 30 గంటల విస్తీర్ణంలో ప్రస్తుతం బీరకాయ, కాకర కాయ, బెండకాయ, గోరు చిక్కుడు, సోర కాయ, మెంతి కూర సాగు చేస్తున్నారు. ఇప్పుడు బీరకాయ పంట చేతికి వచ్చింది. మిగతా భూమిలో వివిధ పంటలు సాగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు.వేములవాడ అర్బన్ మండలం మారుపాకలో రైతునేస్తం కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆ రైతు వివిధ రకాల కూరగాయలు సాగు చేస్తున్న విషయం తెలిసి నేరుగా ఆతడి వ్యవసాయ భూమికి వెళ్లారు.ఏ ఏ పంటలు వేస్తున్నారు? ఎంత విస్తీర్ణంలో వేశారు? సాగులో మెలకువలు .. సాగు విధానం, తదితర అంశాలపై తిరుపతిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చెరుకు తిరుపతి కూరగాయలు సాగు చేయడాన్ని మంగళవారం చూసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో రైతు సంప్రదాయ పంటలు సాగు చేయకుండా కూరగాయలు సాగు చేస్తున్నారని వివరించారు. వరికి బదులుగా కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందే మార్గాన్ని రైతు అవలంబిస్తున్నారని తెలిపారు. మిగతా రైతులు కూడా తమకు ఉన్న భూమిలో ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందాలని, ప్రస్తుత వాతావరణ ఇబ్బందుల నుంచి బయట పడాలని పిలుపు నిచ్చారు. ఉద్యానవన శాఖ, ఇతర శాఖల నుంచి వచ్చే ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ ఏడాది రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు సాగాలని పిలుపు నిచ్చారు.ఈ పరిశీలనలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆత్మ కమిటీ వేములవాడ డివిజన్ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సహించాలి

**విత్తనాలు అందుబాటులో పెట్టాలి**

**అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా ప్రోత్స హించాలని రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, సీజనల్ వ్యాధులపై వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, హౌసిం గ్ ఏఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవార టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికా రులతో వర్షపాతం వివరాలు, మొత్తం సాగు విస్తీ ర్ణం, ప్రస్తుతం ఏ ఏ పంటలు వేశారో ఆరా తీశారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని వెల్ల డించారు. రైతులకు అన్ని విషయాలు వివరించాలని సూచించారు. వరికి బదులుగా కందులు, పెసర్లు, మిను ములు, మొక్క జొన్న, ఆముదం, నువ్వులు, ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుతం కొనసాగుతున్న విత్తన మేళాల్లో అన్ని విత్తనాలు అందుబాటులో పెట్టాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్రస్థాయిలో నిరంతరం హౌసింగ్ పీడీ, డీఈ పర్యవేక్షించాలని సూచించారు. గుడిసెలు, రేకుల షెడ్లలో ఉం టున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయా లని సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్ డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, అధికారులు ఉన్నారు.

# రాజకీయ నైతికతకు ప్రతీక జైపాల్ రెడ్డి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**వాస్తవం, హైదరాబాద్, జూలై 28:**

రాజకీయాల్లో నైతికతకు ప్రతీక కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని సీఎం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థి నాయకునిగా ప్రస్థానం ప్రారంభించిన జైపాల్ రెడ్డి తన తుది శ్వాస వరకు విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని సీఎం పేర్కొన్నారు. తన విషయ పరిజ్ఞానం, వాగ్ధాటితో అటు ప్రజలు, ఇటు పార్లమెంట్‌లో తనదైన ముద్ర వేసిన ఘనత జైపాల్ రెడ్డిదని సీఎం తెలిపారు. ఆయన ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని సీఎం తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కాంగ్రెస్ నేతలు రోహిణ్ రెడ్డి, తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు.

# భద్రాచలం ఏజెన్సీకి ఏమైంది?

**దుమ్ము ధూళితో చర్ల విలవిల**

**ఇసుక లారీల రాకపోకలతో ప్రజలు అవస్థలు**

**ప్రయాణాల్లో ప్రమాదాలు**

**శ్వాసకోశ వ్యాధులు**

**ముడుపుల మత్తులో అధికార యంత్రాంగం?**

**వాస్తవం : చర్ల :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో ఇసుక ర్యాంపుల వల్ల ప్రజా జీవనం అస్తవ్యస్తమైంది. రోజంతా రోడ్లపై దూసుకుపోతున్న ఇసుక లారీల వల్ల దుమ్ము, ధూళితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.ఇసుక లారీల అతివేగం, ఓవర్ లోడ్ వల్ల గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయి. అయినా ప్రభుత్వమైనా, అధికారులైనా పట్టించుకోవడం లేదు. లారీలపై ఎలాంటి ఎంక్వయిరీలు లేవు. ప్రజల బాగోగులు పట్టించుకునే నాథుడే లేడు.రోడ్లపై నిరంతరం తిరిగే లారీలతో రోడ్లన్నీ దుమ్ము కుప్పలుగా మారాయి. రోడ్డు పక్కన ఉన్న , హోటల్లు, తినుబండారాలపై, ఇళ్లపై, మనుషులపై దుమ్ము పేరుకుపోతోంది. రోడ్డు ప్రయాణాలు ప్రమాదపరితంగా మారాయి, ఆ లారీల దుమ్ము వల్ల శ్వాసకోశ సమస్యలు, కంటి జబ్బులు పెరుగుతున్నాయి. పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు.'చర్ల మండలంలో అధికారులు ఉన్నారా లేరా?' అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముడుపులు ముట్టడంతోనే అధికార యంత్రాంగం కళ్లు మూసుకుపోయాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్ని ప్రమాదాలు జరిగినా, ఎంత దుమ్ము వచ్చినా కనీసం స్పందించడం లేదని వాపోతున్నారు.ప్రజల ప్రాణాల కంటే ముడుపులే ముఖ్యమా? అని చర్ల మండల ప్రజలు ప్రభుత్వాన్ని, అధికారులను నిలదీస్తున్నారు. వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

**నరకంగా ప్రయాణం**



'రోజూ దుమ్ము, ధూళితో అవస్తలు పడుతున్నాం..ప్రయాణం చేయాలంటే భయమేస్తుంది. కళ్ళల్లో ఇసుక, ప్రమాదాలు జరుగుతున్నాయి అధికారులకు కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదు.

**బీర బోయిన శేఖర్.. ఆదివాసి గిరిజన నాయకుడు..చర్ల**

# రైతులకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలి

**సుంకె రవిశంకర్ నేతృత్వంలో ఆందోళన**

**బీఆర్ఎస్ కార్యకర్తల అరెస్టు**

**గంగాధర-వాస్తవం**

చొప్పదండి నియోజకవర్గ రైతులకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గంగాధర ఎక్స్‌రోడ్‌లో భారీ ధర్నా నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నేతృత్వంలో జరిగిన ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎల్లంపల్లి--కాలేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా వరదకాల్వలు, చెరువులు, రిజర్వాయర్లకు వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ధర్నాను ఉద్దేశించి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గ రైతులు ప్రస్తుతం తీవ్రమైన సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. వర్షాలు కురుస్తున్నప్పటికీ సాగునీరు అందక రైతులు పంటలు వేయలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లంపల్లి నుంచి కాలేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసి వరదకాల్వలు, చెరువులు, నారాయణపూర్ రిజర్వాయర్‌ను నింపితే వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం రైతుల సమస్యలను విస్మరించి ప్రచార కార్యక్రమాలకే పరిమితమైందని ఆయన విమర్శించారు. రైతు సంక్షేమం గురించి మాట్లాడే కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రైతులు నీటి కోసం ఎదురుచూస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. వెంటనే సాగునీటిని విడుదల చేసి రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు.ధర్నా సందర్భంగా రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు నీరు ఉంటేనే పంట పంట ఉంటేనే ప్రాణం రైతుకు నీళ్లు ఇవ్వాలి ఎల్లంపల్లి నీటిని వెంటనే విడుదల చేయాలి.అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ ధర్నాతో గంగాధర ఎక్స్‌రోడ్‌లో కొంతసేపు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. జాతీయ రహదారిపై రెండు వైపులా వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొనగా, పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగంలోకి దిగి ధర్నాను విరమించాలని నిరసనకారులను కోరారు. అయితే బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన కార్యకర్తలను పోలీస్ వాహనాల్లో స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. అయినప్పటికీ పోలీ సులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి ట్రాఫిక్‌ను పునరుద్ధరిం చారు.ఈ సం దర్భంగా బీఆర్ఎస్ నా యకులు మా ట్లాడుతూ, రైతులకు సాగు నీరు అందిం చడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. రైతుల పంటలు ఎండిపో తున్నా ప్రభు త్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. వెంటనే ఎల్లం పల్లి--కాలేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా వరదకాల్వలు, చెరువులు, రిజ ర్వాయర్లకు నీటిని విడుదల చేయాలని, లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా రైతులతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ధర్నా కార్యక్ర మంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొ ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మొత్తం మీద గంగాధర ఎక్స్ రోడ్ రైతుల నినాదాలతో మార్మోగగా, ఈ ఆందోళన జిల్లాలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.












# ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలి

**ప్రగతిశీల రైతులు, ఉత్తమ ఏఈఓలకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ సన్మానం**

**వాస్తవం : ఎల్కతుర్తి**

రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' కార్యక్రమం విజయవంతంగా 100వ ఎపిసోడ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మంగళవారం రైతు వేదికల ద్వారా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించడంలో కీలక వేదికగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు ఆధునిక సాగు విధానాలు, పంటల యాజమాన్యం, వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయ పద్ధతులపై సూచనలు అందిస్తుండగా, రైతులు తమ సందేహాలను నేరుగా నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకునే అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు మళ్లాలని, తద్వారా సాగు వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు నష్టాలను నివారించుకోవచ్చని సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక రైతుల ఆర్థిక భద్రతకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. విజయ్ చంద్ర, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, టీఆర్‌వీకే శాస్త్రవేత్త నర్సయ్య, సహాయ వ్యవసాయ సంచాలకులు డి. ఆదిరెడ్డి, ఆయిల్ ఫెడ్ డీఎం ఎస్. శంకర్, విశాల సహకార సంఘం చైర్మన్ రవీందర్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, స్థానిక సర్పంచ్ మునిగడప లావణ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, వీరనారాయణపురం సర్పంచ్ పుల్లూరి శ్రీధర్‌రావు, దామెర సర్పంచ్ మంకని పద్మ, ఇందిరానగర్ సర్పంచ్ అంబాల రాజు, బావుపేట సర్పంచ్ బత్తిని రవీందర్, ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్, తహసీల్దార్ ప్రసాదరావు, మండల వ్యవసాయ అధికారి ఎం. రాజ్‌కుమార్, సాంకేతిక వ్యవసాయ అధికారులు కె. రాజ్‌కుమార్, టి. కమలాకర్, ఎం.డి. అఫ్జల్ పాషా, ఏఈఓ అనురిక, ఎంపీఓ రవి, ఏపీఎం కవిత, ఏపీవో అనిత, ఈసీ శ్రీకాంత్, ఎల్కతుర్తి గ్రామ ఉపసర్పంచ్ గొడిశాల రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గొడిశాల రాజన్న, బచ్చు బాబురావు, రైతు రక్షణ సమితి అధ్యక్షుడు హాంగె భాస్కర్‌రావు, బావుపేట మాజీ ఎంపీటీసీ ఎలిగేటి ఇంద్రసేన రెడ్డి, ముప్పు శ్రీనివాస్, ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రైతులు పాల్గొన్నారు.



# ఐటీ కోర్, సైబర్ సెల్ విభాగాలను సందర్శించిన ఎస్పీ

**డిజిటల్ పోలీసింగ్ వ్యవస్థలపై సమీక్షించిన రోహిత్ రాజు**

**వాస్తవం - ఖమ్మం ప్రతినిధి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ ఐటీ కోర్, సైబర్ సెల్ విభాగాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం సందర్శించి, డిజిటల్ పోలీసింగ్ సంబంధించిన కీలక వ్యవస్థల పనితీరు, పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సీసీటీఎన్ఎస్, ఈ–సాక్ష్య, సీఈఐఆర్ పోర్టల్, నాట్ గ్రిడ్ వ్యవస్థల నిర్వహణ విధులు చేస్తున్న సిబ్బందితో విడివిడిగా సమావేశమై ఆయా విభాగాల పనితీరు, పెండింగ్ అంశాలు, సాంకేతికసమస్యలు, డేటా నమోదు, సేవల అమలుపై సమీక్ష చేశారు. కేసులు, దర్యాప్తులో పురోగతి, కేసుల సమాచారం సకాలంలో నమోదు చేయాలని సూచించారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్ల గుర్తింపు, బ్లాక్ చేయడం, రికవరీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. నాట్‌గ్రిడ్ – గాండీవ వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగిస్తూ సమాచార విశ్లేషణ ద్వారా నేరాల నియంత్రణ, దర్యాప్తులో మెరుగైన ఫలితాలు సాధించేలా పనిచేయాలని అధికారులకు సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాలపై వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, బాధితుల డబ్బు రికవరీ, పెండింగ్ కేసుల దర్యాప్తుపై సూచనలు చేశారు. జీఆర్ఎం, ఎంఆర్ఎం, సమన్వయ, సహయోగ్ పోర్టళ్లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రజలకు డిజిటల్ అరెస్ట్, సైబర్ మోసాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దర్యాప్తు నాణ్యత మెరుగుపరిచేందుకు తగినట్లు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన కేసుల్లో బీఎన్ఎస్ సెక్షన్–111 అమలు చేయాలని, అధికారులు, సిబ్బంది నిరంతరం సాంకేతిక శిక్షణ పొందుతూ సైబర్ నేరాల నియంత్రణ విషయంలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అన్ని విభాగాల సిబ్బంది డేటా భద్రతప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, అధికారిక సమాచారాన్ని గోప్యంగా భద్రపరుస్తూ, సైబర్ భద్రతా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలందించాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సైబర్ సెల్ సీఐ జితేందర్, ఐటీ కోర్ ఎస్సై గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముదిరాజులపై తప్పుడు కేసులు నమోదు చేయడం సరికాదు

**మత్స్య సంపదను దోచుకుని ముదిరాజ్ మత్స్యకారులకు తీవ్ర నష్టం చేస్తున్నారు**

**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్**

**వాస్తవం , హనుమకొండ, జులై 28:** రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ముదిరాజ్ జాతి బిడ్డలపై తప్పుడు కేసులు ప్రధానంగా ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తూ,ముదిరాజ్ మత్స్య సంపదను దోచుకోవడం సరికాదని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ )వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్ అన్నారు.ఈ సందర్భంగా హనుమకొండలోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గంలోని పేదలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఎస్సీ ఎస్టీ చట్టాన్ని కొంతమంది స్వార్థం కోసం దుర్వినియోగం చేస్తున్నారని,అలాంటి వారి పైనే తిరిగి కేసు లు నమోదు చేయాలని, రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్న ముదిరాజ్ మత్స్యకారుల వృత్తి చేపలు పట్టడమేనని అలాంటి జీవనోపాధిగల మత్స్య సంపదను దోచుకోవడం సరైనది కాదని ప్రభుత్వం ఇలాంటి సంఘటన లపైన దృష్టి సారించి నిజా నిజాలు తెలుసుకొని విచారణ చేయాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర సలహాదారులు పులి ప్రభాకర్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోలుదాసరి రాము ముదిరాజ్, నందిపాక మొగిలి, గంగరబోయిన కిరణ్, హనుమ కొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్ , బొల్లి భాను ప్రకాష్,బొల్లి ఆశ్రిత్ కుమార్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.



# 'పెద్దికి' రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది



**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి యశోద ఆసుపత్రిలో పరామర్శ.. కుటుంబానికి భరోసా**

**వాస్తవం, హైదరాబాద్, జూలై 28:** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి అందిస్తున్న చికిత్స, ఆరోగ్య పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.పెద్ది కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. అత్యుత్తమ వైద్య సేవలు అందుతున్నాయని, ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

**భూ వివాదాల్లేని నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం.. మంత్రి పొంగులేటి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ–సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. మంగళవారం సెక్రటేరియట్‌లో జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలి దశలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో రీ–సర్వే కార్యక్రమం కొనసాగుతోం దన్నారు. ఈ రీసర్వేపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించేం దుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, రీ–సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు, భూ యజమానులకు వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారం తోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు.రీ–సర్వే పనులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వారానికో సారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాల ను సాధించాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచిం చారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు సంతృప్తి చెందేలా సర్వే చేపట్టాలని ఏది చేసినా ప్రజా కోణంలోనే చేయాలని అన్నారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# దళిత క్రైస్తవ మహా దీక్షలను విజయవంతం చేయాలి

**-ఆగస్టు 3 నుండి 7 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో దీక్షలు - 10న హన్మకొండలో భారీ ర్యాలీ -దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ మాదిగ**

**వాస్తవం : వరంగల్ ప్రతినిధి: జూలై 28**

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ.. ఆగస్టు 3 నుండి 7వ తేదీ వరకు 5 రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లా కేంద్రాల్లో దళిత క్రైస్తవ శాంతియుత మహా దీక్షలు నిర్వహించాలని దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దళిత క్రైస్తవులు ఐక్యంగా పోరాడి ఎస్సీ హోదాను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ని తరాలు మారినా దళితులపై వివక్ష కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు 10న దళితుల మత స్వేచ్ఛ హక్కులను కాలరాసిన "బ్లాక్ డే" నిరసన సందర్భంగా హన్మకొండ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి వరంగల్ జిల్లా కలెక్టరేట్ వరకు దళిత క్రైస్తవ శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహిస్తా మని తెలిపారు. దళిత సమాజం, దళిత క్రైస్తవ సమాజం స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.మతం మారినంత మాత్రాన సామాజిక వివక్ష పోదని, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ దళిత క్రైస్తవులను దళితులుగానే చూస్తారని అన్నారు. కుల వివక్ష ఉన్నంత కాలం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 1950 ఆగస్టు 10న వెలువడిన రాష్ట్రపతి ఉత్తర్వుల వల్ల కేవలం హిందూ మతంలోని దళితులకు మాత్రమే ఎస్సీ హోదా పరిమితమైందని,




దళిత సిక్కులు 1956లో, దళిత బౌద్ధులు 1990లో ఆ హోదా సాధించుకున్నారని గుర్తు చేశారు. కానీ క్రైస్తవులైన దళితులకు మాత్రం 77 ఏళ్లుగా ఈ హక్కు నిరాకరించబడుతోందని అన్నారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 25లకు విరుద్ధమని పేర్కొన్నారు. 2007లో జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ కూడా దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని సిఫార్సు చేసిందని తెలిపారు. ఇది ఎవరికో ఇచ్చే దానం కాదు, దశాబ్దాలుగా జరుగుతున్న చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడమే అన్నారు. ఈ పోరాటంలో తెలుగు రాష్ట్రాల్లోని బిషప్‌లు, పాస్టర్ ఫెలోషిప్, చర్చ్ లీడర్స్, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, కుల సంఘాలు, మహిళలు అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దళిత క్రైస్తవ ఐక్యవేదిక రాష్ట్ర నేత లు మాదాసి బిక్షపతి మాదిగ, సందేలా లాజర్, ఎర్రోళ్ల బాబు, నాగారపు స్వామి, మేకల బాబు, సిలువేరు నగేష్, జన్ను శ్యామ్, పాస్టర్లు బరిగల జనార్దన్, నల గంటి విల్సన్, పాస్టర్ చిదిరాల ముకేశ్, డాక్టర్ గణిపాక క్రాంతి, అర్షం శంకర్, ఈర్ల హరినాథ్, వెండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలంకతో టెస్టు సిరీస్.. జట్టును ప్రకటించిన బీసీసీఐ

**టెస్టుల్లో జడేజా రీఎంట్రీ**




ఇటీవల జింబాబ్వేతో మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తేడాతో భారత్ జట్టు కైవసం చేసుకుంది. వచ్చే నెలలో శ్రీలంకతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ మంగళవారం భారత జట్టును ప్రకటించింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను వెల్లడించింది. ఈ టెస్టు సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించనున్నాడు. అలానే కేఎల్ రాహుల్ వైస్ కెప్టెన్‌గా ఉండనున్నాడు.బీసీసీఐ ప్రకటించిన జట్టులో టీమిండియా సీనియర్ ప్లేయర్ రవీంద్ర జడేజాకు చోటుదక్కింది. దాదాపు ఏడాది తర్వాత జడేజా టెస్టుల్లో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. సారాన్ష్ జైన్‌కు తొలి సారి భారత జట్టులో చోటు దక్కింది. మధ్యప్రదేశ్ తరఫున 131 ఫస్ట్-క్లాస్ వికెట్లు సాధించిన జైన్, ఇటీవల శ్రీలంక 'ఎ' జట్టుపై ఇండియా 'ఎ' తరఫున అద్భుత ప్రదర్శనలతో జట్టులో తన స్థానాన్ని పదిలపరుచుకున్నాడు.అలానే జస్ప్రీత్ బుమ్రా, సాయి సుదర్శన్‌లను ఎంపిక చేసినప్పటికీ సిరీస్ ప్రారంభమయ్యే సమయానికి ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సి ఉంటుందని బీసీసీఐ స్పష్టం చేసింది. రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ లో భాగంగా తొలి టెస్టు ఆగస్టు 15 నుంచి 19 మధ్య గాలే వేదికగా జరగనుంది. ఆగస్టు 23 నుంచి 27 వరకు జరిగే రెండో టెస్టుకు కొలంబో వేదిక కానుంది. ఈ సిరీస్‌కు ముందు భారత జట్టు ఆగస్టు 7వ తేదీ నుంచి కొలంబోలో నాలుగు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది.

**శ్రీలంకతో టెస్టులకు భారత జట్టు:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కెఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, జస్ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవదత్ పడిక్కల్, సరన్ష్ జైన్

# అదుపులేని అక్రమ నిర్మాణాలు

**శేరిలింగంపల్లి సర్కిల్‌కు కూతవేటు దూరంలోనే 20కి పైగా అక్రమ నిర్మాణాలు**

**టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం ఎందుకు?**

**-ప్రభుపాద లేఅవుట్‌లో నిబంధనలకు తూట్లు..**

**ఆధారాలతో బయటపడిన అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎప్పుడు?**

**మసీద్‌బండ ప్రభుపాద లేఅవుట్‌లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు!**

**-కళ్లముందే నిబంధనల ఉల్లంఘన..నిద్రలో సిఎంసి టౌన్ ప్లానింగ్ శాఖ?**

**వాస్తవం : శేరిలింగంపల్లి జూలై 28 :**

హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ, శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని మసీద్‌బండ సమీపంలోని ప్రభుపాద లేఅవుట్, మారుతీనగర్ ప్రాంతంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఈ ప్రాంతంలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఉన్న ఈ ప్రాంతంలో ప్రస్తుతం సుమారు 20 వరకు భవనాలు నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణ దశలో ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సెట్‌బ్యాక్‌లు పాటించకుండా, అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించడం, అవసరమైన పార్కింగ్ సౌకర్యాలను విస్మరించడం వంటి ఉల్లంఘనలు బహిరంగంగానే జరుగుతున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ అక్రమ నిర్మాణాలకు సంబంధించిన ఏడు ఫోటోలు స్పష్టమైన ఆధారాలుగా అందుబాటులో ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇంత స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సాధారణ ప్రజలు చిన్నపాటి మార్పులు చేసినా వెంటనే నోటీసులు జారీ చేసే అధికారులు, భారీ అక్రమ నిర్మాణాల విషయంలో మాత్రం ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలు పెరిగిపోతే భవిష్యత్తులో రహదారుల ఆక్రమణ, ట్రాఫిక్ సమస్యలు, డ్రైనేజీ ఇబ్బందులు, అగ్నిప్రమాదాల సమయంలో సహాయక చర్యలకు ఆటంకం వంటి అనేక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. పట్టణ ప్రణాళిక నిబంధనలను తుంగలో తొక్కుతూ నిర్మాణాలు కొనసాగడం వల్ల మొత్తం కాలనీ రూపురేఖలు దెబ్బతింటాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటి అమలులో టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా విఫలమైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. శేరిలింగం పల్లి సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న ఈ నిర్మాణాలపై ఉన్నతాధికారులు వెంటనే ప్రత్యేక విచారణ జరిపి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రభుపాద లే అవుట్, మారుతీనగర్‌లో కొనసాగుతున్న ప్రతి అక్రమ నిర్మాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనా




లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, విధులలో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని ప్రజలు కోరుతున్నారు,

# రైతులను, ఆసాములను రెచ్చగొడుతున్న హోల్ సేల్ వ్యాపారులు

**హమాలీలకు కూలీ రేట్లు పెంచకుండా**

**హోల్ సేల్ వ్యాపారులు బద్నాం చేయడం మానుకోవాలి**

**గోదావరిఖని మార్కెట్ అధ్యక్షులు ఎంఏ గౌస్**




**వాస్తవం : గోదావరిఖని**

గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని అడిగితే రేట్లు పెంచకుండా హోల్ సేల్ వ్యాపారులు రైతులను ఆసాములను రెచ్చగొడుతూ హమాలీలను బద్నాం చేస్తున్నారని కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ గోదావరిఖని కూరగాయల మార్కెట్ అధ్యక్షులు ఎంఏ గౌస్ ఆరోపించారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా కూరగాయల మార్కెట్ లో హమాలీలకు కూలీ రేట్ల పెంపు విషయం లో మరియు ఇతర సమస్యలపై హోల్ సేల్ వ్యాపారులతో చర్చించి నిర్ణయం తీసుకునే విధానం ఉందని, ఆ నిర్ణయం ప్రకారమే కూలీ రేట్లు పెంచుకోవడం జరిగిందని తెలిపారు.ఇప్పుడు ఉన్న కూలీ రేట్లు పెరిగిన ధరలకు అనుగుణంగా లేవని 2019లో పెంచిన కూలీ రేట్లు అమలు చేయడం వల్ల సరిపోక గత 5 సంవత్సరాలుగా హోల్ సేల్ వ్యాపారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఇంత వరకు కూలీ రేట్లు పెంచలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.హోల్ సేల్ వ్యాపారులు హమాలీల పై ఆసాములతో రైతులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తూ తప్పుడు విధానాలకు పాల్పడుతున్నారని హమాలీలు రైతుల వద్ద కూరగాయలు ఎత్తుకు పోతున్నారని ఆరోపించడం సరైన విధానం కాదని ఆయన స్పష్టం చేశారు.హోల్ సేల్ వ్యాపారులు తమ తప్పుడు విధానాలను మానుకొని కూలీ రేట్లు పెంచాలని లేకుంటే కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్ జానీ మియా , గాలిపెల్లి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



**వాస్తవం : సిరిసిల్ల**

మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, డ్రగ్స్ వినియోగం నివారణ, అక్రమ రవాణా కట్టడి, యువతలో అవగాహన కల్పించే అంశాలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు, రవాణా, విక్రయాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి ఏం జెలా ఆల్ఫ్రెడ్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి హిమశ్రీ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ అనూష, మున్సిపల్, విద్యా శాఖ, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణ చట్టంలో రోడ్ల నిర్మాణానికి సంబంధించిన నిబంధనలను సరళీకరించాలి

**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**




భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 78 సంవత్సరాలు పూర్తవుతున్నా, కేంద్ర ప్రభుత్వం అడవుల పరిరక్షణకు వన్ సంరక్షణ ఏవం సంవర్ధన్ అధినియమ్ అనే చట్టా న్ని రూపొందించింది. ఈ చట్టంలో అటవీ సంరక్షణతో పాటు జంతు సంరక్షణ, ఫ్యాక్ట రీలు, రోడ్లు, ఖనిజ తవ్వకాలు, విద్యుత్, నీటిపారుదల, పర్యాటకం తదితర అంశాలకు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి కానీ అటవీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి ఇబ్బందిగా ఉన్న ఈ చట్టంలోని రోడ్లకు సంబంధించిన క్లాజ్‌ను తొలగించాలని కాంగ్రెస్ సీని యర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ పోటు రామ్ రెడ్డి తెలిపారు. రోడ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం చెల్లించి రోడ్లు వేసే పరిస్థితిలో లేవని, భూమికి బదులు భూమి ఇవ్వగలిగే అవకాశం ఉన్నప్పటికీ, పరిహారం చెల్లించడం రాష్ట్ర ప్రభు త్వాలకు భారంగా మారుతోందని పేర్కొన్నారు.అందువల్ల ఈ చట్టంలో రోడ్ల నిర్మాణా నికి సం బంధించి అవసరమైన వెసులుబాటు కల్పించాలని గౌరవ పార్లమెంట్ సభ్యులు, రాజ్య సభ సభ్యులు, ప్రధానమంత్రి , భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులు, మంత్రులను పోటు రామ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# దేవులవాడలో కొత్త బోరు ప్రారంభం



**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

రాష్ట్ర మైనింగ్ గనుల శాఖ మంత్రి డా గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ ఆదేశాలనుసారం దేవులవాడ గ్రామంలో సర్పంచ్ దుర్గం సమ్మక్క, ఆసరేల్లి తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో కొత్త బోరు వేయించి మోటర్‌ని బిగించారు. తనంతరం కొబ్బరి కాయలు కొట్టి ప్రారాంభించారు. ఈ కార్యక్రమంలో అసంపెల్లి రాజుకుమార్ నిమ్మతి సతీష్, దుర్గం చంద్రకాంత్ పడాల రాజాబాపు , లింగ రాజు నాయకులు,కాంగ్రెస్ పార్టీ కోటపల్లి మండల కార్యదర్శి అసరెల్లీ సారయ్య,ప్రజలు పాల్గొన్నారు.

# రైతు అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వాస్తవం : వరంగల్ ప్రతినిధి:**

రైతు అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలపై సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటలు, నీటి సంరక్షణ పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా జొన్న, సజ్జ, పెసర, మినుము, కంది వంటి పంటలను ఎంచుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి మరింత పెరిగే అవకాశం ఉన్నందున వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని సూచించారు. భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు సరైన సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటలైన పండ్లు, కూరగాయలు, ఆయిల్ ఫామ్ పంటల సాగును పెంచేలా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆరుతడి పంటలు పండించే రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వరి కాకుండా ఆరుతడి పంటలు సాగు చేస్తున్న రైతులకు మెమెంటోలు అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సావిత్రి, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్, స్థానిక సర్పంచ్ శంకర్, పర్వతగిరి గ్రామశాఖ అధ్యక్షులు కుసం రామచందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకటేశ్వర రావు, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి, ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ వెంకన్న, మండల, గ్రామ ముఖ్య నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.





# అటవీ- రెవెన్యూ జాయింట్ సర్వే వేగవంతం చేయాలి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్

**వాస్తవం - ఖమ్మం ప్రతినిధి**



జిల్లాలో అటవీ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన భూసమస్యలు కేటగిరీల వారీగా వర్గీకరించి, అత్యంత ప్రాధాన్యత అంశాలను ముందుగా పరిష్కరించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే అంశాలను సంబంధితశాఖల సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ లో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణు గోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, జిల్లా అటవీశాఖాధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో అటవీ--రెవెన్యూ భూ సమస్యలు, పోడు భూములు, అటవీ అనుమతులు, భూ జాయింట్ సర్వే,ఆర్ఓఎఫ్ఆర్ క్లెయిమ్స్, గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు, వన్యప్రాణుల సంరక్షణ, పర్యాటక అభివృద్ధి, వివిధ శాఖలకు సంబంధించి పెండింగ్ ప్రతిపాదనలపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో నాగుపల్లి, లచ్చగూడెం, పాల్వంచ, ఉప్పుసాక, కరకగూడెం ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు జాయింట్ సర్వే ద్వారా త్వరగా పరిష్కరించాలని సూచించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికవసరమైన బోర్‌వెల్స్, గ్రావెల్ రోడ్లు, రహదారులు, తాగునీటి పథకాలు, విద్యుత్తు, వైద్య సేవలు, విద్యా సదుపాయాలకు సంబంధించిన అటవీ అనుమతులను అత్యంత ప్రాధాన్యతతో మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలతో గత ఏడాది సగటు 6 మీటర్లలో ఉన్న భూగర్భ జలమట్టం ప్రస్తుతం 9 మీటర్లకు పడిపోయిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో తాగునీటి సమస్య దృష్టిలో ఉంచుకుని బోర్‌వెల్స్, మిషన్ భగీరథ, తాగునీటి పథకాల అనుమతులు అత్యవసర ప్రాతిపదికన మంజూరు చేయాలని సూచించారు. ఇప్పటికే గృహాలు ఉండి అదే స్థలంలో ఇందిరమ్మ ఇళ్లు పునర్నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు అటవీ అనుమతులిచ్చి, అటవీభూముల్లో కొత్త గృహనిర్మాణాలు ప్రోత్సహించరాదని స్పష్టంచేశారు. రోడ్లు, విద్యుత్, తాగునీరు, వైద్యసేవలు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అనుమతులను ఆలస్యం చేయకుండా పూర్తిచేయాలని ఆదేశించారు. కొత్తగా అడవులు నరికివేసి సాగు చేపట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎన్నోసంవత్సరాలుగా పోడు సాగులోని గిరిజనులసమస్యలు నిబంధనలమేరకు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో కొత్తగూడెం ఆర్డీఓ మధు, తహసీల్దార్లు, వివిధ శాఖల జిల్లాఅధికారులు, అటవీ అధికారులు, పోలీసుశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పౌనూర్‌లోని పల్లె ప్రకృతి వనం కబ్జా పై విచారణ

**వాస్తవం, జైపూర్,జూలై 28**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని పౌనూరు గ్రామపంచాయతీలో ఉన్న పల్లె ప్రకృతి వనం కబ్జాకు గురైందని నిన్నటి రోజున ఆంధ్రప్రభ వార్త పత్రికలో వార్త ప్రచురితమైనందున, ఈరోజున జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అట్టి స్థలమును సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పల్లె ప్రకృతి వనం భూమి కబ్జాకు గురికాకుండా వెంటనే చుట్టూ ట్రెంచ్ ఏర్పాటు చేయించాలని మరియు ప్లాంటేషన్ చేయించాలని సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగింది. ఇట్టి పర్యటనలో ఎంపీడీవో జి.సత్యనారాయణ , ఏపీఓ బి బాలయ్య , సర్పంచ్ వేముల సుధ , పంచాయతీ కార్యదర్శి ఎం.భాస్కర్ తదితరులు ఉన్నారు.



# ఎస్టిపిపి డిస్పెన్సరిని సందర్శించిన చీఫ్ మెడికల్ ఆఫీసర్

**వాస్తవం , జైపూర్,జూలై 28**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కమ్యూనికేషన్ సెల్, ఎస్టిపిపి ఏరియా ఎస్టిపిపి డిస్పెన్సరిని సందర్శించిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ ఎస్టిపిపి డిస్పెన్సరిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డిస్పెన్సరి లో సింగరేణి ఉద్యోగులకు మరియు కార్మికులకు అందిస్తున్న వైద్య విధానాలు, వైద్య సదుపాయాలు గురించి అక్కడి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి ఎస్టిపిపి ఆధ్వర్యంలో గత కొన్ని నెలలుగా ప్రభావిత గ్రామాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. వైద్యులు మరియు వైద్య సిబ్బంది అన్ని వేళలా రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించడం జరిగింది. డిస్పెన్సరిలో సింగరేణి ఉద్యోగులకు మరియు కాంట్రాక్టు కార్మికులకు నిర్ణిత సమయానికి చేసే పీరి యడికాల్ మెడికల్ ఎక్జామినేషన్ వంటి వైద్య పరిక్షలకు ఇతర ఏరియా హాస్పిటల్స్ కు వెళ్ళకుండా ఇక్కడనే అన్ని వైద్య పరిక్షలు నిర్వహించేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో వారి వెంట డిస్పెన్సరి మెడికల్ సూపరింటెండెంట్ డా. జానకి, సీనియర్ స్టాఫ్ నర్స్ రాజమణి, వార్డ్ అసిస్టెంట్ లు రాజు, తిరుపతి ఇతర వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# జీడీకే -1, 3 ఇంక్లైన్‌లో విద్యుత్ భద్రతా పై డీడీఎంఎస్ తనిఖీ



**వాస్తవం , గోదావరిఖని, జులై 28 :**

సింగరేణి అర్జీ-1 పరిధిలోని జీడీకే నెం.1ఌ3 ఇంక్లైన్ గనిని డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) కోమల్ చౌదరి మంగళవారం క్షుణ్ణం గా తనిఖీ చేశారు. గనిలో విద్యుత్ భద్రత, పరికరాల నిర్వ హణ, నాణ్యత ప్రమాణాలు, గని కార్యకలాపాలకు సంబం ధించిన విద్యుత్ వ్యవస్థలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఫ్యాన్ హౌస్, ఇండోర్ స్విచ్ స్టేషన్, అవుట్‌డోర్ సబ్‌స్టేషన్లను సందర్శించి, విద్యుత్ పరికరాల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, రక్షణ వ్యవస్థలు, నివారణ చర్యలు, నిర్వహణ రికార్డులు, అత్యవసర పరిస్థితుల్లో అను సరించాల్సిన విధానాలను సమీక్షించారు. గనులలో విద్యుత్ సంబంధిత ప్రమాదాలు నివారించేందుకు ప్రతి పరికరాన్ని నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని, భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరా వ్యవస్థల పనితీరు, సిబ్బంది భద్రత, నివారణ చర్యలు, రెగ్యులర్ ఇన్‌స్పెక్షన్లు మరియు నిర్వహణ పనులను నిరంతరం కొనసాగించాలని తెలిపారు. ఈ తనిఖీలో జీడీకే-1 ఏజెంట్ ఎల్. రమేష్, డీజీఎం (సేఫ్టీ) ఈఈఎం పి. రమేష్, మైన్ మేనేజర్ సుధీర్ జక్కు ల్వార్, సేఫ్టీ ఆఫీసర్ జి. మహేష్, పిట్ ఇంజనీర్ పి. శేఖర్, ఏఈ (ఈఌఎం) ఎం. క్రాంతి, సర్వే ఆఫీసర్ ఐ. శ్రీనివాసు గనిలో అమలులో ఉన్న విద్యుత్ భద్రతా చర్యలు, నిర్వహణ విధానాలను డీడీఎంఎస్‌కు వివరించారు.

# సుందర గోదావరిఖని సొగసు చూడతరమా?

## బ్యాంకు ముందు నీరు నిల్వ

### ఖాతాదారులకు అవస్థలు

### తక్షణమే నిల్వ నీటిని తొలగించాలని డిమాండ్




**వాస్తవం , గోదావరిఖని, జులై,28,**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని విద్యానగర్‌లో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ముందు వర్షం నీరు ఎటు వెళ్ళక నిలిచి ఉండడం వల్ల ఖాతా దారులు తమ అవసరాల కోసం బ్యాంకులోకి వెళ్ళేందుకు అనేక అవస్థలు పడుతున్నారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన రిటైర్డ్ ఎంప్లాయిస్‌తో కలిసి బ్యాంకు ముందు నిలిచి ఉన్న నీటిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, నీరు నిల్వ వల్ల బ్యాంకు కు వచ్చే వారు ముఖ్యంగా వృద్ధులు, మహిళలు జారి పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి బ్యాంకు ముందు నిలిచి ఉన్న నీరు బయటకు వెళ్ళేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర సమితి డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. సంబంధిత బ్యాంకు అధికారులు, మున్సి పల్ కార్పొరేషన్ అధికారులు కలిసి నిల్వ నీటిని తొలగించేందుకు తక్షణ చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ లక్ష్మీపతి, సుదర్శన్, బూడిద మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆసాల నవీన్ పాల్గొన్నారు.

# వరద కాలువ నీళ్లు విడుదల చేయకపోతే కలెక్టరేట్ ముట్టడి

## మేచినేని నవీన్ రావు




**వాస్తవం : గంగాధర జూలై 28:**

వరద కాలువలో వెంటనే నీటిని విడుదల చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తా మని గంగాధర మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు హె చ్చరించారు. మంగళవారం గంగాధర చౌరస్తాలో మీడియాతో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ ప్రభు త్వం రాజకీయ ప్రయోజనాల కోసమే వరద కాలు వ నీటి విడుదలను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందని ఆరో పించారు. సాగునీటి కోసం రైతులు ఎదురుచూస్తున్నా ప్రభుత్వం, సం బంధిత అధికా రులు స్పందించడం లేదని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచు కుని వెంటనే వరద కాలువలో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడి సహా ఆందోళన కార్యక్ర మాలు చేపడ తామని హెచ్చరిం చారు. రైతుల సాగునీటి సమస్య పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోక్సో నేరాలపై జిల్లా పోలీసుల ఉక్కుపాదం

**పోక్సో కేసులలో దర్యాప్తు ముమ్మరం**

**నిందుతులకు వరుస కఠిన శిక్షలు**

**పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల శిక్షతో సంచలన తీర్పు**

**నిందుతుని శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను, సిపి సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**

**వాస్తవం : సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మైనర్ బాలిక పై లైంగిక వేధింపుల (పోక్సో) కేసులో నిందితుడుకి 20 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 2 వేల జరిమానా విధిస్తు సిరిసిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ మంగళ వారం తీర్పు వెల్లడించినట్టు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.సిరిసిల్లకి చెందిన బుర్లా చంద్ర శేఖర్ అనే వ్యక్తి సిరిసిల్ల కి చెందిన ఒక మైనర్ బాలికను లైంగిక వేధింపులకు గురి చేయగా, బాలిక యొక్క తల్లి పిర్యాదు మేరకు సిరిసిల్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి అప్పటి సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి దర్యాప్తు అనంతరం నింది తుడిని రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్ఐలు రవీందర్ నాయుడు,శ్రవణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ జనార్ధన్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్ వాదించగా, శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలు పరిశీలీశీచిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన బుర్లా చంద్ర శేఖర్ కి 20 సంవత్సరాలు జైలు శిక్ష,రూ. 2 వేలు జరిమాన విధించారు. పోక్సో కేసుల్లో జిల్లా పోలీసులు సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టి, ప్రాసిక్యూషన్ సమన్వయంతో వేగవంతమైన విచారణ జరిపిస్తూ నిందితులకు వరుసగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు.నేరం చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, కఠిన శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈకేసులో పకడ్బంధిగా దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారి డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి , ప్రస్తుత డిఎస్పీ నాగేంద్రచారి, ప్రస్తుత సిఐ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్,కోర్టు మానిటరిశీగ్ ఎస్ఐ లు రవీందర్ నాయుదు, శ్రవణ్, కోర్టు కానిస్టేబుల్ జనార్దన్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెలను జిల్లా ఎస్పీ అభినందిచారు.



# ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**వాస్తవం: వేములవాడ**

ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్ పై పోలీస్ అధికారులు, సిబ్బంది సన్మయంతో ప్రత్యేక దృష్టి సారించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాలు జారీ చేశారు.జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం వార్షిక తనిఖీ చేశారు.ఈసందర్భంగా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి ,వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్,లాఠీ డ్రిల్‌ను,వారికి కేటాయించిన కిట్ ఆర్టికల్స్ ని పరిశీలించారు.అనంతరం స్టేషన్‌లోని వివిధ విభాగాలు,రికార్డులు,రిజిష్టర్లు,క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్,స్టోర్స్,లాకప్ రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించి,పెండింగ్‌లో ఉన్న కేసులను సమగ్రంగా సమీక్షిస్తూ, విచారణలో ఉన్న కేసుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు,నేరాల స్థితిగతులపై సవివరంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ.... ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేసుల విచారణలో త్వరగతిన దర్యాప్తు,సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు.పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రతను కాపాడాలని,ఫైళ్లను క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉంచాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని,విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని సూచించారు.పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అధికారులు , సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలన్నారు.విలేజ్ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది తరచూ గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తు ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని,అలాగే మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలన మరియు వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు.వివిధ ప్రాంతాల నుంచి వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్టేషన్ పరిధిలో, ముఖ్యంగా దేవాలయ పరిసరాల్లో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పటిష్టంగా అమలు చేస్తూ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి, ట్రాఫిక్ నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల,రౌడి షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ, వారి కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని,చట్టవ్యతిరేక కార్యక్రమాలైన గంజాయి , పేకాట,పిడియాస్ రైస్, మొదలగు వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో డిఎస్పీ, సి.ఐ, సిబ్బందితో కలసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే వెంట వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు,సిఐ వీరప్రసాద్,ఎస్ఐ లు ప్రేమనందం,శ్రీనివాస్,ట్రాఫిక్ ఆర్ఎస్ఐ రాజు,సిబ్బంది ఉన్నారు.






# రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలి

**నిరుద్యోగ భృతి పై వెంటనే ప్రకటన చేయాలి ఏఐవైఎఫ్**

**వాస్తవం : మోత్కూర్**

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, మరియు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కార్యదర్శి ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ డిమాండ్ చేశారు.ఈ రోజు మోత్కూరు మండల నిర్మాణ మహాసభలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ,ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులున్న నియామకాలు చేపట్టకుండా తాత్సారం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనె 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు కానీ ఏడాదిలో కేవలం 55వేల ఉద్యోగాలను మాత్రమే ప్రభుత్వం పూర్తి చేసింది రాష్ట్రంలో లక్షా 91వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని పి ఆర్ సి కమిటీ నివేదిక ఇచ్చినా కానీ నేటికీ భర్తీ చేయలేదన్నారు. పోలీస్ కానిస్టేబుల్ నియామకాలలో 19 వేల పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ కేవలం 5 వేల పోస్టులు భర్తీ చేస్తామనడం విడ్డూరం అన్నారు.సెప్టెంబర్ నెల 8, 9,10 తేదీలలో యాదగిరిగుట్ట లో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహా సభలను విజయవంతం చేయాలనికోరారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులుగా చిప్పలపల్లి ప్రశాంత్ ఉపాధ్యక్షులుగా నారబోయిన ప్రదీప్,ప్రధాన కార్యదర్శిగా మొగుళ్ళ శేఖర్ రెడ్డి సహాయ కార్యదర్శిగా ఊర మచ్చ గిరి,కోశాధికారిగా కొంపెల్లి అరుణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో సిపిఐ మండల కార్యదర్శి అన్నేపు వెంకట్, అంబటి మచ్చ గిరి,గుగ్గిలచంటి,లింగస్వామి,విజయ్ తదితరులు పాల్గొన్నారు .



# బ్యాంకు ముందు నీరు నిల్వ ఖాతాదారులకు అవస్థలు

**తక్షణమే నిల్వ నీటిని తొలగించాలని డిమాండ్**

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్**

**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని విద్యానగర్‌లో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ముందు వర్షం నీరు ఎటు వెళ్ళక నిలిచి ఉండడం వల్ల ఖాతా దారులు తమ అవసరాల కోసం బ్యాంకు లోకి వెళ్ళేందుకు అనేక అవస్థలు పడుతున్నారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన రిటైర్డ్ ఎంప్లాయిస్‌తో కలిసి బ్యాంకు ముందు నిలిచి ఉన్న నీటిని పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ,నీరు నిల్వ వల్ల బ్యాంకు కు వచ్చే వారు ముఖ్యంగా వృద్ధులు,మహిళలు జారి పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారుమున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి బ్యాంకు ముందు నిలిచి ఉన్న నీరు బయటకు వెళ్ళేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర సమితి డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు.సంబంధిత బ్యాంకు అధికారులు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కలిసి నిల్వ నీటిని తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డి






మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ లక్ష్మీపతి సుదర్శన్ బూడిద మల్లేష్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆసాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ్‌పూర్‌లో వడ్డెర సంఘం గ్రామ కమిటీ ఘనంగా ఏర్పాటు

**వాస్తవం : ఎల్కతుర్తి**

ఎల్కతుర్తి మండలంలోని జగన్నాథ్‌పూర్ గ్రామంలో వడ్డెర సంఘం గ్రామ కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు వల్లేపు సుధాకర్, హుస్నాబాద్ నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు బొంత రమేష్, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గొలేన ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్కతుర్తి పట్టణ అధ్యక్షులు ఓర్సు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి అల్లెపు ప్రశాంత్, కోశాధికారి అల్లెపు రాజు హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. అలాగే గోపాల్‌పూర్ గ్రామ అధ్యక్షులు సూర మొగిలి, ఉపాధ్యక్షులు గండికోట జంపయ్య, ప్రధాన కార్యదర్శి ఓర్సు కొమురయ్య, సహాయ కార్యదర్శి గండికోట రాము పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం జగన్నాథ్‌పూర్ గ్రామ వడ్డెర సంఘం నూతన కమిటీని ప్రకటించారు. మహిళా అధ్యక్షురాలిగా శివరాత్రి ఈశ్వరమ్మ, అ



ధ్యక్షులుగా శివరాత్రి మల్లయ్య, గౌరవాధ్యక్షులుగా బొంత అనిల్, ఉపాధ్యక్షులుగా బొంత సది, ప్రధాన కార్యదర్శిగా శివరాత్రి మొగిలి, కార్యదర్శిగా బొంత సాంబారాజు, కోశాధికారిగా శివరాత్రి చిరంజీవి, ప్రచార కార్యదర్శిగా కస్తూరి కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారి నాయకత్వంలో జగన్నాథ్‌పూర్ గ్రామ వడ్డెర సంఘం మరింత బలోపేతమై, గ్రామాభివృద్ధితో పాటు వడ్డెర సమాజ సంక్షేమానికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# రామగుండంలో అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**టీయూఎఫ్ఐడీసీ డీఎంఎఫ్‌టీ**

**ఇతర నిధులతో చేపట్టిన పనులను నాణ్యతతో పూర్తి చేయాలి**

**పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను**

**అంచనాలతో వెంటనే సంప్రదించాలి**

**రామగుండం మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్**

**అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ - విఠల్‌నగర్**

**మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ**

**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టీయూఎఫ్ఐడీసీ ,డీఎంఎఫ్‌టీ ,ఇతర నిధుల ద్వారా చే పట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్ర మాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.సోమవారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె అరుణశ్రీతో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభివృద్ధి పనుల పురోగతి నిధుల వినియోగం పనుల నాణ్యతపై స మగ్రంగా సమీక్షించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా అన్ని పనులను వేగవంతం చేయాలని సూచించారు ప్రతి పనిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని పనుల అమలులో నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారుటీయూ ఎఫ్ఐడీసీ డీఎంఎఫ్‌టీతో పాటు ఇతర నిధులతో చేపట్టిన పనుల న్నింటినీ నిర్దేశించిన కాలపరిమితిలో పూర్తి చేసి ప్రజల కు





అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు అనంతరం జిల్లా కలెక్టర్‌లి రామగుండం మండలంలోని గోదావరిఖని (విఠల్‌నగర్)లో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు భవనాల పరిస్థితి మౌలిక వసతులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారుపాఠశాలకు అవసరమైన అదనపు గదులు, మరమ్మతులు ఇతర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన అంచనాలతో కూడిన సమగ్ర ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని పాఠశాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా అవసరమైన అన్ని చర్యలనుప్రాధాన్యతతో చేపట్టాలనిసూచించారుఈసమావేశంలో మున్సిపల్ అధికారులు ఇంజనీరింగ్అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిపి అభివృద్ధి కార్యకలాపాలపై సమీక్ష



**వాస్తవం : మద్నూర్**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని గ్రామ పంచాయతీలలో 45 రోజులకు ఒకసారి నిర్వహించే సామర్థ్యం పెంపు అభివృద్ధి కార్యకలాపాలపై సమీక్షా సమావేశం మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశాన్ని ఎంపీడీఓ సత్యనారాయణ అధ్యక్షతన ఎంపీఓ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇందులో వివిధ గ్రామాల సర్పంచులతో పాటు కార్యదర్శులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాలనుసారం అధికారులు గ్రామాలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఈ సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీఓ రామ్మోహన్,ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి,ఏవో రాజు,పంచాయత్ రాజ్ శాఖ ఏఈ అరుణ్, ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఏఈ మహమూద్,ఐకెపి ఎపిఎం జగదీష్ కుమార్,ఉపాధి హామీ ఎపిఓ పద్మ, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శిలు, ఉపాధి హామీ టెక్నికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కేజీబీవీలో 14 ఏళ్ల బాలికలకు**

# హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీ



**వాస్తవం :ఎల్కతుర్తి**

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణలో భాగంగా ఎల్కతుర్తి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో 14 సంవత్సరాలు పూర్తి చేసుకున్న బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను మంగళవారం అందజేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్కతుర్తి వైద్యాధికారి డాక్టర్ ఎం. రాజశేఖర్ పర్యవేక్షణలో 16 మంది బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను అందించారు.వ్యాక్సినేషన్‌కు ముందు విద్యార్థినుల తల్లిదండ్రులను సమావేశపరిచి, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాముఖ్యతను వివరించిన అనంతరం వారి లిఖితపూర్వక సమ్మతి తీసుకుని వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి అనితా దేవి, ఎల్కతుర్తి ఉపకేంద్రానికి చెందిన ఏఎన్ఎంలు శ్రీమతి బి. సరూపరాణి, శ్రీమతి పుష్పలత, ఆశా కార్యకర్త జంపాల రాధిక పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**మూసిపట్ల గ్రామంలో**

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**వాస్తవం : మోత్కూర్**

మూసిపట్ల గ్రామంలో సైబర్ నేరాలు, సైబర్ మోసాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని మోత్కూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, ఎస్‌హెచ్‌ఓ శ్రీ సి. వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయవద్దని సూచించారు.ఏదైనా సైబర్ మోసం జరిగినట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.అలాగే, ప్రజలు అధిక వడ్డీకి రుణాలు ఇచ్చే అనధికారిక చిట్‌ఫండ్ నిర్వాహకులు, ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు మరియు లైసెన్స్ లేని రుణదాతల వద్ద అప్పులు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి వ్యక్తుల వద్ద రుణాలు తీసుకోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో పాటు వేధింపులకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

# భీమ్ రెడ్డి నగర్ కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

**ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌ను సందర్శించిన అజయ్ యాదవ్, కొత్త కిషోర్ గౌడ్,సింగిరెడ్డి పద్మారెడ్డి, పోగుల దిలీప్ రెడ్డి**

**ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రతి ఓటర్ భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి**

**నిర్ణీత గడువులోపు ఎస్ఐఆర్ పారములు పూర్తి చేయాలని సూచన**

**మేడిపల్లి : వాస్తవం :**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిది లోని భీమ్ రెడ్డి నగర్ కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియ శరవేగంగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, భీమ్ రెడ్డి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లోని ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లకు ఎస్ ఐ ఆర్



ఫారం లు అందించారు. అనంతరం ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని బిఎల్ఓ లకు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను నిర్ణీత సమయంలో సమర్పించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు రాకేష్, అనిత ,సుశీల, బాబు, నరేందర్, బి ఎల్ ఏ లు, డివిజన్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలి

**ఎమ్మార్వో బొమ్మ రాములు**

**వాస్తవం : రాజేంద్రనగర్**

ప్రజల సహకారంతో రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులు సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ మండల ఎమ్మార్వో బొమ్మ రాములు అన్నారు. మంగళవారం మండల ఎమ్మార్వో కార్యాలయంలో లక్ష్మీగూడా, మైలార్ దేవ్ పల్లి, కాటేదాన్, గహన్ పహాడ్, శాస్త్రిపురం, బుద్వేల్ లకు సంబంధించిన రాజకీయ పార్టీ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా 86 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 107,441 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 53,264 మంది ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ అయినట్లు సూచించారు. మిగిలిన 47,514 మంది ఓటర్ల డిజిటల్లైజేషన్ కావాల్సి ఉందని



పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను రాజకీయ నాయకుల ప్రతినిధులకు తెలిపారు. అర్హులైన ఓటర్లు తమ ఎన్యుమరేషన్ ఫామ్ లు బి ఎల్ ఓ లకు అందించే విధంగా పార్టీ నాయకులు సహకారం అందించాలని కోరారు.

## రోడ్డుకు మరమ్మతులు

# రోడ్డు గుంతల్లో మట్టి పోయించిన సర్పంచ్

**వాస్తవం : చందుర్తి**



ఇటీవల కురిసిన మోస్తరు వర్షాలకు గ్రామీణ రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రభుత్వం ముందస్తుగా అంచనా వేయకపోవడంతో పాటు ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో పాడైన రోడ్లపై ప్రజలు అవస్తలు పడుతున్నారు. దాంతో స్థానిక నాయకులే తాత్కాలిక మరమత్తులు చేయిస్తున్నారు. కిష్టంపేట గ్రామంలోకి బండపల్లి కి వెళ్లే రోడ్డు(ఒర్రె దగ్గర ) మట్టి రోడ్డు గుంతలు పడి గ్రామ స్తులు అవస్తలు పడుతుండగా, గ్రామ సర్పంచ్ మొకనపల్లి దేవరాజు స్వంత ఖర్చులతో జేసీపీ సహాయం తో గుంతలలో మట్టి పోయించాడు.ప్రస్తుతానికి తాత్కాలిక మట్టి రోడ్డు ఇబ్బం దులు లేకుండా ఉందని,దీంతో పలువురు,రైతులు,గ్రామస్తులు,కృతజ్ఞతలు తెలి పారుకన్నుల పండుగ గా రుక్మిణి పాండురంగ స్వామికళ్యాణం.

# వేలాదిగా హాజరైన భక్తులు

**వాస్తవం : అందోల్**



రుక్మిణి సమేత శ్రీ పాండురంగ స్వామి కళ్యాణం కన్నుల పండుగగా వేలాది మంది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.అందోల్ నియోజకవర్గం లోని చౌటుకూరు మండలం దేవుని అంగడిపేట గ్రామంలోగత వారం రోజులు జ రుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు క ళ్యాణం జరిగింది. అనంతరం రంగురంగుల విద్యుత్ దీపాల తో దేదీప్యమానంగా వెలిగిన రథోత్సవం చూడము చ్చటగా సా గింది వేలాది మంది భక్తులు హాజరవ్వగా జై శ్రీమన్నారాయ ణ పాండురంగ స్వామి కి జై అంటూ భక్తులు పునీతులయ్యారు.

# నేరెళ్ల దాష్టికం సిగ్గుతో తలదించుకునే ఘటన

**అప్పుడు పాలించిన కుటుంబంలో ఉన్నందుకు నేను సిగ్గుతో తలదించుకుంటూ క్షమాపణ అడుగుతున్నా**

**రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కేటీఆర్‌లు బాధితులకు ఎందుకు న్యాయం చేయటం లేదు?**

**దాష్టికానికి పాల్పడిన పోలీసులకు, ధనదాహంతో ప్రాణాలు తీసిన బడా బాబులకు ఎందుకు శిక్ష పడలేదు?**

**బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రూపాయి అందలేదు.. వారికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి**

**ఈ సంఘటనపై రాజకీయాలు మాని అన్ని పార్టీలు మానవత్వంతో బాధితులను ఆదుకోవాలి**

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**

**వాస్తవం : తంగళ్ళపల్లి**

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు గత ప్రభుత్వంలో నేరెళ్లలో జరిగిన దాష్టీకం మొత్తం తెలంగాణ సమాజం తలదించుకునే సంఘటన అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. సంఘటన జరిగి దాదాపు 9 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కూడా ఈ దాష్టీకానికి పాల్పడిన ఒక్క పోలీసుకు గానీ ధన దాహంతో పేదల ప్రాణాలు తీసిన పెద్దలకు గానీ ఎందుకు శిక్ష పడలేదని కవిత ప్రశ్నించారు. నేరెళ్లలో పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడంతో ఆనారోగ్యం పాలై ఇటీవల చనిపోయిన గంధం గోపాల్ కుటుంబాన్ని మంగళవారం కవిత పరామర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఈ సంఘటన జరిగినప్పుడు తాను కూడా భాగస్వామిగా ఉన్నందుకు సిగ్గుతో తలదించుకోని క్షమాపణ అడుగుతున్నానని అన్నారు. బాధితులను ఏదో టూరిస్టులు వచ్చి పరామర్శించినట్లు కాకుండా వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతానని కవిత చెప్పారు. బాధితులందరికీ కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**రేవంత్ రెడ్డి,బండి సంజయ్, కేటీఆర్ ఏంచేస్తున్నారు**

కొంత మంది ధన దాహం కారణంగా నెరేళ్ల నేల నెత్తురుతో తడి చిందని, ఇసుక కోసం ఎంతో మంది ప్రాణాలను బలి తీసు కున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక కన్నా ప్రాణాలు పలుచన అయ్యాయా అంటూ ప్రశ్నించారు.ఇసుక లారీల కారణంగా ఒక బిడ్డ ప్రాణం పోతే...దానికి నిరనస చేపట్టినందుకు 8 మందిని ఐదు రోజుల పాటు చిత్ర హింసలకు గురి చేసి కొట్టారని కవిత గుర్తు చేశారు. చివరకు జైలర్ కూడా వారి దెబ్బలు చూసి జైల్లోకి తీసుకోనని చెబితే ఈ సంఘటన బయటకు వచ్చిందన్నారు. “ఈ సంఘటను వాడుకోని ఓట్లు వేయించుకున్న రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌లను నేను ప్రశ్నిస్తున్నా. దాష్టికానికి పాల్పడిన ఒక్క పోలీసుకైనా శిక్ష పడిందా? జాతీయ ఎస్సీ కమిషన్ ను తీసుకొచ్చిన బండి సంజయ్ ఆ రిపోర్ట్ ఏమైందో చెప్పాలి”. అని కవిత డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ బాధితులకు ఎందుకు న్యాయం చేయటం లేదని కవిత ప్రశ్నించారు. ఎస్పీ పై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ ఆదేశిస్తే ఓ ఎస్సైని బలి చేసి...మిగతా పోలీసులను కాపాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో రాజకీయాలు మాని అన్ని పార్టీలు బాధితులకు న్యాయం జరిగేందుకు పోరాటం చేయాలని కవిత పిలుపునిచ్చారు. తాము టూరిస్ట్ ల మాదిరిగా కాకుండా బాధితులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటామన్నారు. అన్ని పార్టీలు కూడా బాధితులకు ఏదో విధంగా సాయం చేయాలని కోరారు. ఎస్సీ కమిషన్ రిపోర్ట్ కోసం అవసరమైతే బాధితులతో కలిసి ఢిల్లీ వరకు వెళ్తామన్నారు. తెలంగాణ రక్షణ సేన అని తమ పార్టీ పేరును ఊరికే పెట్టుకోలేదని తెలంగాణను రక్షించుకునేందుకు ఆ పేరు పెట్టుకున్నామని చెప్పారు.

**30 నెలలుగా నెరేళ్ల బాధితుల పేరెత్తని సీఎం**

నెరేళ్ల బాధితులను వాడుకోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓట్లు వేయించుకున్నారని కవిత అన్నారు. కానీ గెలిచి 30 నెలలు గడుస్తున్న నెరేళ్ల పేరెత్తటం లేదని ఆగ్రహం వ్యక్తం చే



శారు.ఇంత మానవత్వం లేకుండా ఎలా ఉంటారని ప్రశ్నించారు.“నెరేళ్ల బాధితుల కన్నీళ్ల పునాదులపై మీరు అధికారం సాధించారు. న్యాయం జరిపిస్తామంటూ మీరా కుమార్‌ను కూడా అప్పట్లో ఇక్కడకు తీసుకొచ్చారు. పొన్నం ప్రభాకర్ , భట్టి ,అడ్లూరి లక్ష్మణ్ మీ మానవత్వం ఏమైంది?” అంటూ కవిత నిలదీశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా రాలేదన్నారు. చనిపోయిన గోపాల్ కుటుంబం 9 ఏళ్ల పాటు హాస్పిటల్స్ చుట్టు తిరిగి లక్ష లు ఖర్చు చేశారని కవిత విచారం వ్యక్తం చేశారు. గోపాల్ కుటుంబంతో పాటు నెరేళ్ల బాధితులందరికీ కోటి రూపాయల పరిహారం చెల్లించాలని కవిత డిమాండ్ చేశారు. దాష్టీకానికి పాల్పడిన పోలీసులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటేనే ప్రజలను కొట్టొద్దని పోలీసులకు భయం ఉంటుందన్నారు. తెలంగాణ ఆడబిడ్డగా ఎట్టి పరిస్థితుల్లో నెరేళ్ల బాధితులకు జరిగిన అవమానం పై పోరాటం ఆపేది లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కవిత కోరారు.

**నేరెళ్ల బాధితులకు పరామర్శ**

పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడంతో తీవ్రంగా గాయపడిన బాధితులను కవిత పరార్శించారు. బాధితుడు బానయ్య నివాసంలో హరీశ్ సహా ఇతర బాధితులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నేరెళ్ల బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# మటన్ మార్కెట్ పనులను పరిశీలించిన పంచాయతీరాజ్ ఏఈ, సర్పంచ్

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మధ్యలో నిలిచిపోయిన మటన్ మార్కెట్ నిర్మాణ పనులను పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్,ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలగందుల నర్సింలు, గ్రామపంచాయతీ ఈవో కృష్ణ, వార్డు సభ్యులు ఆరెకటిక రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాలుకార్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా మటన్ మార్కెట్ నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని సర్పంచ్ ఎలగందుల నర్సింలు ఆరెకటిక సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు. ఎన్నో రోజులుగా మధ్యలో నిలిచిపోయిన పనులను పూర్తి చేస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మటన్ మార్కెట్ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆరెకటిక సంఘం సభ్యులు



సర్పంచ్‌ను కోరగా, తప్పకుండా నిర్మాణ పనులు పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం రోడ్లపైనే మాంసం దుకాణాలు నిర్వహించడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. మటన్ మార్కెట్‌తో పాటు డైలీ మార్కెట్‌ను కూడా ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు కోరారు. మార్కెట్ నిర్మాణం పూర్తయితే ప్రజలకు, వ్యాపారులకు సౌకర్యంగా ఉంటుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# జోరుగా మట్టి అక్రమ దందా

**నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు**

**జేసీబీలతో తవ్వకాలు టిప్పర్లతో ఇటుక బట్టీలకు తరలింపు**

**ఆందోళనలో గ్రామస్తులు .. చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**వాస్తవం : మద్దూరు**

మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. మండల పరిధిలోని సలాక్‌పూర్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్న ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. గత కొన్ని రోజులుగా సలాక్ పూర్ శివార్లలో జేసీబీలతో పెద్ద ఎత్తున భూములను తవ్వేస్తూ, టిప్పర్ల ద్వారా ఇటుక బట్టీలకు యథేచ్ఛగా తరలిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఈ దందా సాగుతున్నా.. సంబంధిత రెవెన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడుగంటుతున్న భూగర్భ జలాలు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా నడుస్తున్న ఈ అక్రమ తవ్వకాల వల్ల భవిష్యత్తులో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయే ప్రమాదం ఉందని పర్యావరణ ప్రేమికులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాల రాకపోకలతో స్థానిక రహదారులు సైతం ధ్వంసమవుతున్నాయని వారు మండిపడుతున్నారు. మద్దూరు మండలంలో రోజుకో చోట ఇలాం





టి మట్టి దందాలు సాగుతున్నా అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, సలాక్‌పూర్‌లో జరుగుతున్న అక్రమ మట్టి తరలింపుపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

# హుస్నాబాద్ పట్టణ ప్రవాస్ యోజనలో బూత్ కమిటీల సమావేశం

**వాస్తవం : హుస్నాబాద్**

హుస్నాబాద్ పట్టణంలో సర్ పట్టణ ప్రవాస్ యోజనలో 24 గంటల కార్యక్రమంలో భాగంగా బీజేపీ బూత్ కమిటీలసమావేశం జరిగింది. బీజేపీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టణ సంయోజకులు ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీకి బూత్ కమిటీలే బలమని ప్రతి బూత్ కమిటీ సభ్యుడు తన పరిధిలోని ప్రతి కుటుంబాన్ని కలుస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. సర్ ప్రవాస్ యోజన కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పార్టీ తరఫున నిరంతరం పోరాడే కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని తెలిపారు. ప్రతి బూత్ కమిటీ చురుకుగా పనిచేస్తూ యువత,మహిళలు,రైతులు,మేధావులు మరియు అన్ని వర్గాల ప్రజలను పార్టీతో అనుసంధానం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, రాబోయే ఎన్నికల్లో హుస్నాబాద్ పట్టణంలోని



ప్రతి బూత్‌లో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృధ్విరాజ్,బూత్ అధ్యక్షులు,పార్టీ రాష్ట్ర,జిల్లా,పట్టణ నాయకులు లక్కిరెడ్డి తిరుమల,తోట స్వరూప,సమ్మయ్య, దొడ్డి శ్రీనివాస్,తగురం లక్ష్మణ్,రాయికంటి చందు,గుత్తికొండ విద్యాసాగర్,బోగే మహిపాల్,మ్యాన వేణు,ఎర్రవెల్లి ప్రశాంత్,మల్లం ప్రశాంత్,పొగుల శేఖర్,ఆకునూరి భావన, రమేష్, లింగంపల్లి రాములు,శ్రీమతి,లలిత,లక్ష్మి,జ్యోతి, స్వప్న, లావణ్య, విరస్వామి,సందీప్,రమేష్,రవీందర్,రాజు సాయికృష్ణ అరవింద్ అక్షిత కిట్టు కిషోర్ రాహుల్ సాగర్ శంకర్ అఖిల్ శ్రీధర్ భగత్ సింగ్ రమాదేవి అనిత శివసాయి శ్రీనివాస్ వేణు, బొలిశెట్టి సురేష్,నందకుమార్,రాజు సుధాకర్ తదితరులు వివిధ బూత్ కమిటీల సమావేశంలో పాల్గొన్నారు.

పి.ఆర్ టి యు.ఆధ్వర్యంలో

# సభ్యత్వ నమోదు కార్యక్రమం



**వాస్తవం : ముప్కాల్**

2026 సంవత్సరానికి పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ ముప్కాల్ మరియు కేజీబీవీ పాఠశాల లో మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి కొండ్రు నవీన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి వివిధ సమస్యలు గురించి చర్చించడం జరిగిందని, అలాగే రానున్న రోజుల్లో ప్రభుత్వ మానిఫెస్టోలో పెట్టిన సిపిఎస్ రద్దు పి ఆర్ టి యు బాధ్యత అని పి ఆర్ టి యు అందరినీ కలుపుకొని అన్ని కేటగిరీల ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక పెద్ద సంఘం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సునీత కేజీబీవీ ఇంచార్జ్ మేడం శ్యామల మరియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరేందర్ ప్రసాద్ లక్ష్మణ్ శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ మండల అసోసియేట్ అధ్యక్షులు రవి కుమార్ మహిళా ఉపాధ్యక్షురాలు ఇందిరా మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేరళ పాఠశాలలో అదనపు తరగతులు




**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మండలంలోని కేరళ మోడల్ బ్రాంచ్‌లలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు సాయంత్రం 5:00 గంటల నుంచి 6:30 గంటల వరకు అక్రమంగా అదనపు తరగతులు నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ వేములవాడ మండల కార్యదర్శి కడారి శివ ఆరోపించారు. కేరళ మోడల్ స్కూల్ మంగళవారం సాయంత్రం సందర్శించిన సందర్భంగా శివ మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులపై అదనపు విద్యాభారం మోపుతూ తరగతులు నిర్వహించడం సరికాదని అన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి అక్రమ తరగతులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యా అధికారి స్పందించి సంబంధిత పాఠశాలలపై విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయిరామ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd No. 914/2015
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110



జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి



**వాస్తవం : చిగురుమామిడి**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలలో నిర్వహించే విత్తన మేళా రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమాలను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి తాటిపెల్లి తాటిపెల్లి పున్నం చందర్ రెడ్డి తెలిపారు.మంగళవారం సుందరగిరి రైతు వేదికలో విత్తన మేళాను నిర్వహించారు.ఈ నెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు రైతు వేదికలో విత్తన మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎల్ నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం నమోదు కావడంతో రైతులు వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకుఈ విత్తన మేళాలో పెసర్లు,కందులు, మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉంచామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు చేయటం ద్వారా కలిగే లాభాలను రైతులకు తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట సాగును రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగ శిరీష,వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి పైన స్టిక్కర్ అతికించండి

## తహసిల్దార్ ప్రేమ్ కుమార్



**వాస్తవం జూబ్లీహిల్స్**

గత నెలలో (25 జూన్ 2026) ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదలైన సర్ కార్యక్రమం ముగింపు దశకు( గడువు 3ఆగస్టు 2026) వస్తున్నందున పంపిణీ చేసినఎలక్షన్ ఎన్యుమరేషన్ ఫామ్ ల ను ఓటర్ నుండి స్వీకరించి డిజిటలైజ్ చేయాల్సిందిగా బి.ఎల్.ఓ.లతో పాటు బిఎల్ఎ లతో( జూబ్లీహిల్స్ నియోజకవర్గం)మంగళవారం నిర్వహించిన సమావేశంలో కోరారు ఖైరతాబాద్ తహసీల్దార్,ఎ. ఇ.ఆర్. ఓ.(61)ప్రేమ్ కుమార్.ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ( బి ఎల్ వో, తో పాటు బి ఎల్ ఎ)ప్రతి ఇంటి పైన స్టిక్కర్ అతికించాల్సిందిగా కోరారు. ఎ.ఎస్. డి. లిస్ట్ ను తనిఖీ చేసుకోవాల్సిందిగా వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కిందిస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వెంకట్రావుపేటలో హైమాస్ లైట్



**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామ వ్యవసాయ మార్కెట్ వద్ద కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం రూ.1.25 లక్షల వ్యయంతో నూతన హైమాస్ లైట్‌ను ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలకు, రైతులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది.వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులు రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాములు, తేళ్లు వంటి ప్రమాదాలతో పాటు దొంగల భయం కూడా రైతులను వెంటాడుతున్న పరిస్థితిని గుర్తించిన వేములవాడ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ఈ హైమాస్ లైట్ ఏర్పాటు కావడం అభినందనీయం.అలాగే నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య , వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ కృషి ఫలితంగా కోనరావుపేట మండలానికి మంజూరైన మొత్తం 8 హైమాస్ లైట్లలో ఒకదాన్ని వెంకట్రావుపేట గ్రామానికి కేటాయించడం రైతులకు ఎంతో మేలు చేసే నిర్ణయంగా నిలిచింది.ఈ అభివృద్ధి కార్యక్రమం అమలులో నిరంతరం కృషి చేసి, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ గ్రామానికి ఈ సౌకర్యం అందించడంలో సహకరించిన కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానుక


మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190






మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను
వాస్తవం
అదుపులేని విమర్శలు
అనవసర శపథాలు
సీఎం నోట నుంచి ఆ మాటలా?

వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక

జనోదయ వాస్తవం
తెలుగు దినపత్రికలకు
జిల్లా ప్రతినిధులు కావలెను
అశేష పాఠకాదరణ ఉన్న వాస్తవం, జనోదయ తెలుగు దినపత్రికలకు
అన్ని జిల్లాల నుంచి జిల్లా ప్రతినిధులు కావలెను.
జర్నలిజం మీద పూర్తి స్థాయి పట్టు ఉండి జిల్లా రాజకీయ,సామాజిక,
ఆర్థిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉండి...
ప్రజా సమస్యల మీద నాణ్యమైన కథనాలు , ప్రజలకు ఉపయుక్తమైన
వార్తలను అందించగలిగే సామర్థ్యం ఉన్న పాత్రికేయులకు ఆహ్వానం.
ఎలాంటి టార్గెట్లు ,మంత్లీ కట్టడాలు ఉండవు
క్షేత్రస్థాయిలో తిరిగి కథనాలు రాయాల్సి ఉంటుంది
తెలుగు భాషలో మంచి నైపుణ్యం,
వార్త రచనలో అనుభవం ఉండాలి
సంప్రదించాల్సిన
వాట్సాప్ నంబర్
8074124190
9618616110